# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 251 (కాంప్లిమెంటరీ కాపీ) 29-5 - 2024 పేజీలు : 14

Digital Edition


# తెలంగాణ అంటేనే త్యాగాలు, పోరాటాలు

- ఇక్కడ రాచరిక వ్యవస్థకు తావు లేనేలేదు
- తెలంగాణ పోరాటం స్ఫురించేలా చిహ్నం
- రాష్ట్రగీతం రూపకల్పన బాధ్యతలు అందెశ్రీకి అప్పగింత
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణలో రాచరిక వ్యవస్థకు తావులేదని, తెలంగాణ అంటే త్యాగాలు, పోరాటాలని, తెలంగాణ పోరాటాలు, చిహ్నాలు, తెలంగాణ తల్లి, గీతం స్ఫురించేలా తెలంగాణ చిహ్నం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం రూపకల్పన బాధ్యతలు కవి అందెశ్రీకి ఇచ్చామని, అందెశ్రీ ఎవరిని ఎంచుకుని గేయ రూపకల్పన చేస్తారనేది ఆయన ఇష్టమన్నారు. ఏ సంగీత దర్శకుడిని పెట్టి గేయ రూపకల్పన చేయాలనేది తనపనికాదన్నారు. రాష్ట్ర గేయ రూపకల్పన బాధ్యత అంతా అందెశ్రీ దేనని, తెలంగాణ చిహ్న రూపకల్పన నిజామాబాద్ వ్యక్తికి ఇచ్చామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మంగళవారం మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు. మేడిగడ్డ ప్రాజెక్టు వెన్నెముక ఇరిగిందని తాను ముందే చెప్పానని, గత ప్రభుత్వం నీళ్లను సముద్రంలోకి విడిచిందని, సముద్రంలో పోసిన నీళ్లకు కరెంట్ బిల్లు కట్టమని చెప్పారు. ఎన్నికల కోడ్ రాష్ట్రంలో ఉన్నందున ఫోన్ టాపింగ్‌పై సమీక్ష జరపలేదన్నారు.


వివరాలు 2లో..








# పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ పాలన

జయజయహే తెలంగాణ గీతం రాజముద్రలో మార్పులపై మండిపడ్డ కేటిఆర్

# కోర్టులంటే తృణమూల్‌కు లెక్కలేదు

- తీర్పులను కూడా వక్రీకరిస్తున్నారు
- తీర్పులను అమలు చేసేది లేదని బెదిరింపులు
- అవినీతి రహిత పాలన తట్టుకోలేకపోతున్న విపక్షాలు
- బెంగాల్,జార్ఖండ్ ప్రచారంలో ప్రధాని మోడీ


తృణమూల్‌కు న్యాయస్థానాలంటే లెక్కలేదని, కోర్టు తీర్పులను ఖాతరు చేయడం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. పశ్చిమబెంగాల్‌లోని జాదవ్‌పూర్, బారాసత్‌లో మంగళవారంనాడు సుడిగాలి ప్రచారంలో తృణమూల్ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. కోర్టుల తీర్పులను అమలు చేసేది లేదని టీఎంసీ చెబుతుండటంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తమకు అనుకూలంగా తీర్పులు ఇవ్వని న్యాయమూర్తులపై గూండాలను సైతం ఉసిగొలుపుతారా? అని ప్రశ్నించారు

# 400 సీట్లు కాదు..200 తెచ్చుకోండి చూద్దాం

## మోడీ ప్రకటనలపై ఖర్గే మండిపాటు

**అమృత్‌సర్, ప్రతినిధి :**

భారతీయ జనతా పార్టీ 'అబ్ కీ బార్ 400 పార్' నినాదంతో ఈసారి ఎన్నికల్లో దిగడం, ఇంతవరకూ జరిగిన ఆరు విడతల ఎన్నికలో దాదాపు లక్ష్యానికి చేరుకున్నామని క్లెయిమ్ చేసుకోవడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మంగళవారంనాడు స్పందించారు. 400 సీట్ల క్లెయిమ్ 'బక్వాస్' అని కొట్టిపారేశారు. ఆ పార్టీకి 200 సీట్లు కూడా దాటవని చెప్పారు.అమృత్‌సర్‌లో మంగళవారంనాడు జరిగిన మీడియా సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ, గత ఎన్నికలతో పోల్చుకుంటే ఈ ఎన్నికల్లో బీజేపీ సీట్లు తగ్గుతాయని, కాంగ్రెస్, 'ఇండియా' కూటమి లబ్ది పొందుతుందని చెప్పారు. అలాంటప్పుడు 400 సీట్లకు పైగా గెలుచుకుంటామని ఏ ఆధారంతో వాళ్లు (బీజేపీ) చెబుతున్నారని ప్రశ్నించారు. 'మీరు (సీట్లు) తగ్గుతూ మేము పెరుగుతున్నాం. 400 సీట్లు మాట మరిచిపోండి. అదంతా నాన్సెన్స్. మీరు కనీసం ప్రభుత్వాన్ని కూడా ఏర్పాటు చేయలేరు. మీకు 200 సీట్లకు మించి రావు' అని ఖర్గే స్పష్టం చేశారు.



# నరేంద్రమోడీకి ప్రజలతో సంబంధం లేదు

## కేవలం పరమాత్మతోనే ఆయనకు బంధం

## ఎన్నికల ప్రచారంలో రాహుల్ ఎద్దేవా

**ప్రతినిధి :**

దేశ ప్రజలకు సేవ చేసేందుకు ఆ పరమాత్మే తనను పంపారని ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. మంగళవారం ఉత్తరప్రదేశ్‌లోని డియోరియాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. 'మనలో ప్రతి ఒక్కరూ జీవసంబంధమైన వారు. కానీ నరేంద్ర మోడీ జీవసంబంధమైన వారు కాదు. సేవ చేయడానికి ఆయనను పరమాత్మ పంపారు. అయితే రైతులు, కార్మికులకు సేవ చేసేందుకు పరమాత్మ ప్రధాని నరేంద్ర మోడీని పంపలేదు. కానీ అంబానీ, అదానీలకు సాయం చేయడానికే పరమాత్మ ఆయనను పంపారు' అని ఆయన ఎద్దేవా చేశారు. నిజంగా పరమాత్మ మోడీని పంపి ఉంటే ఆయన పేదలు, రైతులకు సాయపడేవారని రాహుల్ చెప్పారు. బడా పారిశ్రామికవేత్తలు, సంపన్నుల సేవలో మోడీ తరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి ప్రజా సమస్యల్ని కాషాయనేతలు విస్మరిస్తున్నారని రాహుల్ ఆరోపించారు.






# కేజ్రీవాల్‌కు సుప్రీం షాక్

బెయిల్ పొడిగింపు అభ్యర్థన తిరస్కరణ


వార్త 2లో


# ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్

# తీర్పును రిజర్వ్ చేసిన ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ,**

ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. మద్యం పాలసీ కేసులో కవిత ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్‌ను కోరారు. ఈ కేసులో ఇరువర్గాల వాదనలు విన్న జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. కవిత తరఫున న్యాయవాది వానదలు వినిపిస్తూ.. విచారణ సమయంలో దర్యాప్తు సంస్థలకు ఆమె సహకారం అందిస్తున్నార న్నారు. అయితే, కవితకు బెయిల్ ఇవ్వొద్దని ఈడీ, సీబీఐ వాదనలు వినిపించాయి. బెయిల్ ఇస్తే సాక్ష్యాలను ధ్వంసం చేసే అవకాశం ఉందని పేర్కొన్నాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అక్రమ సొమ్ము నేరుగా కవితకు చేరిందని ఈడీ వాదించింది. కేసులో కవిత కీలక పాత్రధారి అని.. ఇందుకు వాట్సాప్ చాట్, ఇతర ఆధారాలు ఉన్నాయని పేర్కొంది. కవిత తరఫున న్యాయవాది నితీష్ రాణా కౌంటర్ వాదనలు వినిపించారు. కేసులో బుచ్చిబాబును నిందితుడిగా చేర్చకపోవడం.. అరెస్టు చేయక[illegible]డం అనుమానాలకు తావిస్తోందన్నారు. బుచ్చిబాబు స్టేట్‌మెంట్లు కోర్టు పట్టించుకోవద్దని..

ఆగస్టు 2023 తర్వాత ఎలాంటి కొత్త సాక్ష్యాలు ఈడీ చూపించలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సాక్ష్యాల ధ్వంసం చేసిన సమయంలో ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. కవిత తన ఫోన్లు పని మనుషులకు ఇచ్చారని.. రూ.190 కోట్ల అక్రమ సొమ్ము చేరిందన్న ఈడీ వాదనలో నిజం లేదన్నారు. దీనిపై ఎలాంటి సాక్ష్యాలు ఈడీ చూపలేదన్నారు. కవిత అరెస్ట్ విషయంలో సీబీఐ చట్ట ప్రకారం నడుచుకోలేదని.. కవిత అరెస్ట్‌కు సీబీఐ కారణాలు చెప్పలేదని పేర్కొన్నారు. ఈడీ వాదనలు వినిపిస్తూ.. కవిత ఈడీకి ఇచ్చిన ఫోన్ల డేటాను ఫార్మాట్ చేసినట్టు ఫోరెన్సిక్ నివేదిక ఇచ్చిందని పేర్కొంది. సూర్యాస్తమయానికి ముందే కవితను అరెస్టు చేశామని.. ట్రాన్సిట్ రిమాండ్ అవసరం లేదని.. గోప్యత హక్కును భంగపరచలేదని ఈడీ వాదించింది. ఇరువర్గాల వాదనలను విన్న కోర్టు [illegible]యిల్ పిటిషన్ నిర్ణయాన్ని రిజర్వ్ చేసింది.





# సన్నబియ్యం టెండర్ల రద్దు

విపక్షాల పోరుతోనే రద్దు నిర్ణయం

మాజీమంత్రి జగదీశ్ రెడ్డి


వార్త 2లో

# పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ పాలన

## జయజయహే తెలంగాణ గీతం గురించి తెలుసా

## రాముద్రలో మార్పులపై మండిపడ్డ కెటిఆర్

హైదరాబాద్,

తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరు పిచ్చోడి చేతిలోరాయిలా తయారయ్యిందని, రేవంత్ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే రాష్ట్ర గేయంలో మార్పులకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టగా, తాజాగా రాష్ట్ర రాజముద్రపై సైతం మార్పులు చేపడుతుండటంతో మాజీ మంత్రి కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పిచ్చోడి చేతిలో రాయిలాగా రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన ఉందంటూ కాంగ్రెస్ సర్కార్ పై విమర్శలు గుప్పించారు. ప్రముఖ కళాకారుడు అలె లక్ష్మణ్ రూపొందించిన రాష్ట్ర రాజముద్రలో తెలంగాణ చరిత్రకి, సాంస్కృతిక వారసత్వానికి, గంగా- జమునా తహజీబుకి ప్రతీకలుగా కాకతీయ తోరణం, చార్మినార్ ఉండటం.. రాచరిక పోకడనట అంటూ అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతంలో మాత్రం రాజముద్రలో ఉన్న చార్మినార్ గురించి 'గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే చార్మినార్' అని పాడుకోవాలి అంటూ కేటీఆర్ సెటైర్లు వేశారు. 'కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప' అని అదే రాచరిక పరిపాలన గురించి ప్రస్తుతించాలి ! అసలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గాని, ఆయన మంత్రి వర్గంలో ఒక్కరికైనా రాష్ట్రగీతంలో ఏమున్నదో తెలుసా ? అని సోషల్ మీడియా వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. ఇదేం రెండునాల్కల వైఖరి..! ఇదెక్కడి మూర్ఖపు ఆలోచన అంటూనే కాకతీయ కళాతోరణంపై ఎందుకంత కోపం.. చార్మినార్ చిహ్నంపై ఎందుకంత చిరాకు అని కేటీఆర్ ప్రశ్నించారు. అవి రాచరికపు గుర్తులు కాదు.. వెయ్యేళ్ల సాంస్కృతిక వైభవానికి చిహ్నాలు అని, వెలకట్టలేని తెలంగాణ అస్తిత్వానికి నిలువెత్తు ప్రతీకలు అని కేటీఆర్ పేర్కొన్నారు. జయజయహే తెలంగాణ గీతంలో ఏముందో తెలుసా ? కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప అని, గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే ఈ చార్మినార్ చిహ్నం. అధికారిక గీతంలో కీర్తించి.. అధికారిక చిహ్నంలో మాత్రం అవమానిస్తారా..? రెండు నాల్కల ధోరణి ఏంటని ప్రశ్నించారు. చార్మినార్ అంటే ఒక కట్టడం కాదు.. విశ్వనగరం హైదరాబాద్ కు ఐకాన్ అన్నారు. కాకతీయ కళాతోరణం అంటే ఒక నిర్మాణం కాదు.. సిరిసంపదలతో వెలుగొందిన ఈ నేలకు నిలువెత్తు సంతకం కానీ.. వాటిని రాష్ట్ర అధికారిక చిహ్నం నుంచి తొలగించడం అంటే.. తెలంగాణ చరిత్రను చెరిపేయడమే అని, 4 కోట్ల తెలంగాణ ప్రజల గుండెలను గాయపరచడమే అని కేటీఆర్ రాసుకొచ్చారు.కర్ణాటక అధికారిక చిహ్నంలోనూ రాచరికరపు గుర్తులు ఉంటే.. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని తొలగిస్తుందా చెప్పండి. భారత జాతీయ చిహ్నంలో అశోకుడి స్థూపం నుంచి స్వీకరించిన 3 సింహాలు ఉన్నాయి.. జాతీయ పతాకంలో ధర్మచక్రం ఉందని, వాటిని ఏం చేయాలనుకుంటున్నారో చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు. కాకతీయుల కాలంలో నిర్మించిన చెరువులనూ పూడ్చేస్తారా ? అసెంబ్లీని కూల్చేస్తారా ? నేడు తెలంగాణ గుర్తులు మారుస్తామంటున్నారు.. రేపు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ సరిహద్దులూ చెరిపేస్తారా అని ఎక్స్ లో కేటీఆర్ ట్వీట్ చేశారు. గత పదేళ్లుగా తెలంగాణ ప్రభుత్వ అధికారిక చిహ్నంపై యావత్ రాష్ట్ర ప్రజల ఆమోదం ఉంది. సబ్బండ వర్ణాల మనసు గెలుచుకున్న సంతకం సైతం ఉందన్నారు. కానీ నేడు రాజకీయ ఆనవాళ్లను తొలగించాలన్న కక్షతో తెలంగాణ అధికారిక చిహ్నాన్ని చెరిపేస్తే సహించేది లేదని కేటీఆర్ హెచ్చరించారు. ఓరుగల్లు సాక్షిగా... మీ సంకుచిత నిర్ణయాలపై సమరశంఖం పూరించి, తెలంగాణ ప్రజల్ని ఏకం చేసి ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరికలు పంపారు.

# కేజ్రీవాల్‌కు సుప్రీం షాక్

## బెయిల్ పొడిగింపు అభ్యర్థన తిరస్కరణ

న్యూఢిల్లీ,

ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. తనకు మరో వారం రోజులపాటు మధ్యంతర బెయిల్ గడువు పొడిగించాలని కేజ్రీవాల్ పెట్టుకొన్నఅత్యవసర పిటిషన్‌ను సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్ తోసిపుచ్చింది. జస్టిస్ జేకే మహేశ్వరి, కేవీ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం.. కేజ్రీవాల్ పిటిషన్‌ను పరిశీలించి ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ పిటిషన్‌పై తదుపరి ఆదేశాల కోసం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్‌కు పంపుతున్నట్లు వెకేషన్ బెంచ్ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. మద్యం కుంభకోణం కేసులో మని లాండరింగ్ వ్యవహారంలో సీఎం కేజ్రీవాల్‌ను ఈ ఏడాది మే 21వ తేదీన ఈడీ అరెస్ట్ చేసింది. అనంతరం ఆయన తీహార్ జైలుకు తరలించింది. అయితే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తన పార్టీ తరఫున ప్రచారం నిర్వహించు కోవాలంటూ ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ నేపథ్యంలో మే 10వ తేదీ కేజ్రీవాల్‌కు కండిషన్లతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఆ క్రమంలో జూన్ 2వ తేదీన మళ్లీ లొంగిపోవాలని కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే తనకు అనారోగ్య సమస్యలు ఉన్నాయని.. దీంతో తనకు మరో వారం రోజుల బెయిల్ పొడిగించాలంటూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జస్టిస్ జేకే మహేశ్వరి, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన వెకేషన్ బెంచ్ పై విధంగా స్పందించింది.

# సన్నబియ్యం టెండర్ల రద్దు

## విపక్షాల పోరుతోనే రద్దు నిర్ణయం

## మాజీమంత్రి జగదీశ్ రెడ్డి

హైదరాబాద్,

సన్నబియ్యం టెండర్ల వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. సన్న బియ్యం టెండర్లను రద్దు చేసినట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తమ వద్ద ఉన్న సన్నధాన్యంతో బియ్యం సరఫరా చేస్తామని పేర్కొన్నారు. దీంతో భారీ కుంభకోణానికి అడ్డుకట్ట పడిందని, ప్రభుత్వానికి భారీ మొత్తంలో నష్టం తప్పినట్టయిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కావాలనే టెండర్లలో ఎక్కువ ధరలు కోట్ చేశారని మాజీమంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. టెండర్లు కావాలనే వేశారని, ఆరోపణలు రావడంతో రద్దుచేశారని అన్నారు. ఇటీవల గురుకులాలతోపాటు మధ్యాహ్న భోజనం పథకం కోసం 2.20 లక్షల టన్నుల సన్న బియ్యం కొనుగోలుకు పౌరసరఫరాల సంస్థ టెండర్లు పిలిచింది. టెండర్లలో నాలుగు సంస్థలు పాల్గొని బిడ్ దాఖలు చేశాయి. ఆయా కంపెనీలు రింగ్ అయినట్టుగా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నాలుగు సంస్థలు కూడా దాదాపు ఒకే ధరను కోట్ చేయడం గమనార్హం. ఒక్కో సంస్థ కేవలం 10 పైసల తేడాతో బిడ్ దాఖలు చేసినట్టు తెలిసింది. సగటున కేజీకి రూ.57 చొప్పున ధర కోట్ చేశాయి. టెండర్లను బహిర్గతం చేసిన తర్వాత ధరపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. బహిరంగ మార్కెట్‌లోనే రూ.42-45 మధ్య కేజీ సన్న బియ్యం లభించే పరిస్థితి ఉంటే, రూ.57కు కొనుగోలు చేయాలన్న పౌరసరఫరాల శాఖ నిర్ణయంపై విమర్శలు వెల్లువెత్తాయి. టెండర్ల మాటున రూ.330 కోట్ల కుంభకోణం జరుగుతున్నదంటూ బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఆరోపించారు. ప్రతిపక్షాల నుంచి ఆరోపణలు వెల్లువెత్తడం, ప్రజల్లోనూ దీనిపై తీవ్ర వ్యతిరేకత వస్తుండటంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. ఈ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి కూడా సీరియస్ అయినట్టు తెలిసింది. వెంటనే సన్నబియ్యం కొనుగోలు టెండర్లను రద్దు చేయాలని అదేశించినట్టు సమాచారం. దీంతో అధికారులు టెండర్లను రద్దు చేశారు. అందుబాటులో ఉన్న ధాన్యం అమ్మేసి, బియ్యం కొనుగోలు చేయాల్సిన అవసరం ఏమిటనే ప్రశ్నలు వినిపించాయి. దీంతోపాటు ధాన్యం టెండర్లలో పాల్గొని టెండర్ దక్కించుకున్న సంస్థలే బియ్యం టెండర్లలో పాల్గొనడంపై అనుమానాలు వ్యక్తమయ్యాయి.

# తెలంగాణ అంటేనే త్యాగాలు, పోరాటాలు

## ఇక్కడ రాచరిక వ్యవస్థకు తావు లేనేలేదు

## తెలంగాణ పోరాటం స్ఫురించేలా చిహ్నం

## రాష్ట్రగీతం రూపకల్పన బాధ్యతలు అందెశ్రీకి అప్పగింత

## మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేంవత్ రెడ్డి

న్యూఢిల్లీ,

తెలంగాణలో రాచరిక వ్యవస్థకు తావులేదని, తెలంగాణ అంటే త్యాగాలు, పోరాటాలని, తెలంగాణ పోరాటాలు, చిహ్నాలు, తెలంగాణ తల్లి, గీతం స్ఫురించేలా తెలంగాణ చిహ్నం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం రూపకల్పన బాధ్యతలు కవి అందెశ్రీకి ఇచ్చామని, అందెశ్రీ ఎవరిని ఎంచుకుని గేయ రూపకల్పన చేస్తారనేది ఆయన ఇష్టమన్నారు. ఏ సంగీత దర్శకుడిని పెట్టి గేయ రూపకల్పన చేయాలనేది తనపనికాదన్నారు. రాష్ట్ర గేయ రూపకల్పన బాధ్యత అంతా అందెశ్రీ దేనని, తెలంగాణ చిహ్న రూపకల్పన నిజామాబాద్ వ్యక్తికి ఇచ్చామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మంగళవారం మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు. మేడిగడ్డ ప్రాజెక్టు వెన్నెముక ఇరిగిందని తాను ముందే చెప్పానని, గత ప్రభుత్వం నీళ్లను సముద్రంలోకి విడిచిందని, సముద్రంలో పోసిన నీళ్లకు కరెంట్ బిల్లు కట్టమని చెప్పారు. ఎన్నికల కోడ్ రాష్ట్రంలో ఉన్నందున ఫోన్ టాపింగ్‌పై సమీక్ష జరపలేదన్నారు. ఫోన్ టాపింగ్ అంశం అధికారులు చూసుకుంటు న్నారని, దానితో తనకు ఎలాంటి సంబంధం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హార్డ్ డిస్కులను ధ్వంసం చేశారని, అన్నింటిపై సీబీఐ విచారణ అడిగే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు ఫోన్ టాపింగ్‌పై సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తాను ఫోన్ ట్యాపింగ్ చేయించడం లేదని, అలాంటి పనులు చేయనని స్పష్టం చేశారు. బ్యాకప్ డేటాకు సంబంధించిన హార్డ్ డిస్కులు ఫామ్ హౌస్‌లో ఉన్నాయో.. ఇంకా ఎక్కడ ఉన్నాయో విచారణ అధికారులు తేల్చాలని ముఖ్యమంత్రి అన్నారు.ఒరాష్ట్రంలో విద్యుత్ సమస్య, కోతలు లేవని, కొన్ని చోట్ల వర్షాల కారణంగా సదుపాయాలలో అవంతరాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పక్క రాష్ట్రంలో పోలీసు అధికారులందరినీ కూడా ఎన్నికల సమయంలో ట్రాన్స్‌ఫర్ చేశారని, తెలంగాణలో ఎలాంటి ట్రాన్స్‌ఫర్‌లు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయన్నారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలు ఎలాంటి ఆరోపణలు చేయకుండా ఎన్నికలు జరిగాయని, స్వేచ్ఛాయుత వాతావరణంలో రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించామన్నారు. ఎక్కడ కూడా అధికార దుర్వినియోగం చేశామని ప్రతిపక్షాలు సైతం ఆరోపణలు చేయలేదన్నారు. కాగా ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ అవతరణ దినోత్సవం కార్యక్రమానికి హాజరుకావాలని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీకి ఆహ్వానం పంపించారు. అయితే ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు కొనసాగుతుందన్నారు. ఈ కేసుపై ఇంకా ఎలాంటి రివ్యూ చేయలేదన్నారు. ఇటు మేడిగడ్డపై జ్యుడిషీయల్ విచారణ నివేదిక తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే చాలా విషయాలు చర్చించేది ఉందని చెప్పారు. కాళేశ్వరం కరెంటు బిల్లులు అన్ని సముద్రం లో వదిలిన నీళ్లల్లాంటివని విమర్శించారు. 52 టీఎంసీల నీళ్లు సముద్రం పాలు అయ్యాయని చెప్పారు.తెలంగాణ లో ఎన్నికలు పారదర్శకంగా జరిగాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆత్మ, ఉద్యమ స్ఫూర్తి, ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించేలా రాష్ట్ర అధికారిక చిహ్నం తయారవుతోందన్నారు. అధికారిక చిహ్నంపై చిత్రకారులు రుద్ర రాజేశంతో సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఆయన నివాసంలో చర్చించారు. ఈ సందర్భంగా పలు నమూనాలను ఆయన పరిశీలించారు. తుది నమూనా ఎలా రావాలన్న అంశంపై సూచనలు చేశారు.

# కోర్టులంటే తృణమూల్‌కు లెక్కలేదు

## తీర్పులను కూడా వక్రీకరిస్తున్నారు

## తీర్పులను అమలు చేసేది లేదని బెదిరింపులు

## అవినీతి రహిత పాలన తట్టుకోలేకపోతున్న విపక్షాలు

## బెంగాల్,జార్ఖండ్ ప్రచారంలో ప్రధాని మోదీ

కోల్‌కతా,




తృణమూల్‌కు న్యాయస్థానాలంటే లెక్కలేదని, కోర్టు తీర్పులను ఖాతరు చేయడం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. పశ్చిమబెంగాల్‌లోని జాదవ్‌పూర్, బారాసత్‌లో మంగళవారంనాడు సుడిగాలి ప్రచారంలో తృణమూల్ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. కోర్టుల తీర్పులను అమలు చేసేది లేదని టీఎంసీ చెబుతుండటంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తమకు అనుకూలంగా తీర్పులు ఇవ్వని న్యాయమూర్తులపై గూండాలను సైతం ఉసిగొలుపుతారా? అని ప్రశ్నించారు.పశ్చిమబెంగాల్‌లో 2010 నుంచి వివిధ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఓబీసీ స్టాటస్‌ను కోల్‌కతా హైకోర్టు ఇటీవల తోసిపుచ్చింది. ఈ తీర్పును మమతా బెనర్జీ తప్పుపట్టారు. తీర్పు తమకు ఆమోదయోగ్యం కాదన్నారు. కోర్టు తీర్పుపై బీజేపీ ప్రభావం కనిపిస్తోందని ఆరోపించారు.2010 తర్వాత మంజూరు చేసిన ఈబీసీ సర్టిఫికెట్లు చెల్లవంటూ కోల్‌కతా హైకోర్టు తీర్పు ఆమోదయోగ్యం కాదని టీఎంసీ ప్రకటించడం తనకు దిగ్భ్రాం÷-రతి కలిగించిందని ఎన్నికల ప్రచార సభలో మోదీ చెప్పారు. తమ మోసాలు, అబద్దాలు బహిర్గతం కావడం టీఎంసీకి ఇష్టం ఉండదని, న్యాయవ్యవస్థ పట్ల, రాజ్యాంగం పట్ల వారికి విశ్వాసం లేదా? అని ప్రశ్నించారు. తమ మోసాలు బయటపెట్టిన న్యాయమూర్తులపై కూడా గూండాలను ఉసిగొల్పుతారా అనేది తాను తెలుసుకోవాలనుకుంటున్నానని అన్నారు. కేవలం తమ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకే రామకృష్ణ మిషన్, భారత్ సేవాశ్రమ్ సంఘ్ సాధువులకు వ్యతిరేకంగా మమతా బెనర్జీ ఇటీవల కామెంట్లు చేశారని మోదీ తప్పుపట్టారు. పశ్చిమబెంగాల్‌లో పౌరసత్వ సవరణ చట్టాన్ని (సీఏఏ) అమలు చేసేది లేదని మమత చెబుతున్నారని, అయితే సీఏఏ అమలును ఎవరూ ఆపలేరని, చట్టానికి ప్రజల నుంచి అసాధారణమైన మద్దతు ఉందని చెప్పారు. సీఏఏ అనేది ప్రజలకు పౌరసత్వం ఇచ్చే చట్టమే కానీ, ఊడలాక్కునే చట్టం కాదన్నారు. కేవలం ఓటు బ్యాంకు కోసం సీఏఏపై టీఎంసీ తప్పుడు సమాచారం ప్రచారం చేస్తూ ప్రజలను భయపెడుతోందని వివరించారు.ఇకపోతే అవినీతిరహిత పాలన అందిస్తున్నందుకు ప్రతిపక్ష నేతలు తనపై కోపం పెంచుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. దేశంలో మళ్లీ అవినీతి రాజ్యం తెచ్చేందుకు తనను ప్రధాని పదవి నుంచి దింపేయాలని కుట్రలు పన్నుతున్నట్లు మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం జార్ఖండ్‌లోని దుమ్కాలో జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. 'జార్ఖండ్ లోని జేఏఎం ప్రభుత్వం అనేక కుంభకోణాలు చేసి డబ్బు సమకూర్చుకుంటోంది. జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీబహిరంగంగా నన్ను బెదిరిస్తున్నాయి. మోదీని తొలగించి మళ్లీ స్కాంలు చేయాలనుకుంటున్నారు. జేఎంఎం, కాంగ్రెస్‌లు జార్ఖండ్‌ను అన్ని విధాలుగా లూటీ చేస్తున్నాయి. ఇక్కడ చాలా అందమైన పర్వతాలు ఉన్నాయి. కానీ జార్ఖండ్‌లో బయటపడుతున్న నోట్ల పర్వతాల గురించే దేశం మాట్లాడుతోంది. జేఎంఎం, కాంగ్రెస్ వ్యక్తుల ఇళ్లల్లో నోట్లకట్టలు పట్టుబడుతున్నాయి. ఇంత డబ్బు మద్యం కుంభకోణం నుంచి, టెండర్ స్కాం నుంచి, మైనింగ్ స్కాం నుంచి వస్తోంది. ప్రతిపక్ష నేతలు సైనికుల భూమిని సైతం వదల్లేదు. భూములను లాక్కోవడానికి వారు తమ తల్లిదండ్రుల పేర్లను మార్చుకున్నారు. రాష్ట్రంలో పేదలు, గిరిజనుల భూములు కబ్జా అయ్యాయి. వీరి చెర నుంచి జార్ఖండ్‌కి విముక్తి లభించాలి'అని మోదీ వ్యాఖ్యానించారు.ముస్లిం రిజర్వేషన్ అంశంపై ప్రతిపక్షాలపై విరుచుకుపడిన మోదీ తాను జీవించి ఉన్నంత కాలం ఓబీసీల రిజర్వేషన్లను లాక్కోలేరని అన్నారు. 'ఇండియా కూటమి నేతలు ముస్లింలకు మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇస్తారు. మోదీ జీవించి ఉన్నంత కాలం గిరిజనులు, దళితులు, వెనకబడిన తరగతుల రిజర్వేషన్లను లాక్కోలేరు. హిందూ, ముస్లిం అంశం తీసుకొచ్చి నాపై అనవసర ఆరోపణలు చేస్తున్నారు. కమలంపై ఎంత బురదజల్లితే అంత వికసిస్తుంది' అని మోదీ పేర్కొన్నారు. జూన్ 1న చివరి దశ లోక్‌సభ ఎన్నికలు జరగనుండగా.. ఫలితాలు జూన్ 4న వెలువడనున్నాయి.

# బిఆర్ఎస్ వ్యతరేకుల ఫోన్ల ట్యాపింగ్

## మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు సహకారంతో పనులు

## అదనపు ఎస్పీ భుజంగరావు వాంగ్మూలం

హైదరాబాద్,

ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ భుజంగరావు వాంగ్మూలంలో మరిన్ని సంచలన విషయాలు బయటకు వచ్చాయి. దర్యాప్తు బృందానికి భుజంగరావు కీలక విషయాలు వెల్లడించారు. 'భారాసకు వ్యతిరేకంగా పనిచేసే వారి ఫోన్లు ట్యాప్ చేశాం. మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు సహకారంతో ట్యాపింగ్ చేశాం. భాజపా, కాంగ్రెస్‌లకు ఆర్థికంగా సాయపడే వారి ఫోన్లు ట్యాప్ చేశాం. భారాసలో వ్యతిరేక స్వరం వినిపించే నేతల ఫోన్లు ట్యాప్ చేశాం. ఎస్ఓటీ, టాస్క్‌ఫోర్స్ సహకారంతో ఫోన్ ట్యాపింగ్ చేశాం. విపక్ష నేతలు, విద్యార్థి నేతలు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాప్ చేశాం' అని భుజంగరావు చెప్పినట్లు సమాచారం. 'విపక్ష నేతల కుటుంబసభ్యుల ఫోన్లు, వాహనాలు ట్రాక్ చేశాం. జీహెచ్ఎంసీ ఎన్నికల సమయంలో ట్యాపింగ్ చేశాం. మూడు ఉప ఎన్నికల సమయంలోనూ ట్యాపింగ్ చేశాం. మునుగోడులో భాజపా, కాంగ్రెస్ మద్దతుదారుల ఫోన్లు ట్యాప్ చేశాం. మాదాపూర్ ఎస్ఓటీ పోలీసుల మద్దతుతో ఆపరేషన్ చేపట్టాం. మళ్లీ భారాసను అధికారంలోకి తెచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం. భారాస నేతల సూచనలతో పలు సెటిల్‌మెంట్లు చేశాం. కంపెనీలు, వీఐపీలు, వ్యాపారవేత్తల వివాదాలు సెటిల్ చేశాం. రెండు ప్రైవేట్ ఆస్పత్రుల నుంచి భారీగా డబ్బు తరలించాం. భారాస నేతల ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ వాహనాల్లో డబ్బు తీసుకెళ్లాం' 'రియల్టర్ సంధ్యా శ్రీధర్‌రావు ఎలక్టోరల్ బ్యాండ్లు కొనేలా చేశాం. మాట వినకపోతే కేసులతో ఇబ్బంది పెడతామని హెచ్చరించాం. కామారెడ్డి అసెంబ్లీ ఎన్నిక కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. వెంకటరమణారెడ్డి, రేవంత్ సోదరుడు కొండల్ రెడ్డిపై నిఘా పెట్టాం. పేపర్ లీకేజీపై కేటీఆర్‌ను విమర్శించిన వారి ఫోన్లు ట్యాప్ చేశాం' అని భుజంగరావు చెప్పినట్లు సమాచారం.

# రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడు

## ఎన్టీఆర్‌కు నివాళి అర్పించిన తనయుడు బాలకృష్ణ

హైదరాబాద్,

తెలుగువారి ఆరాధ్యదైవం ఎన్టీఆర్ అని, రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడని, ఎన్టీఆర్ పథకాలనే అందరూ అవలంబిస్తున్నారని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. దివంగత నటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు తెలుగు రాష్ట్రంలో ఘనంగా జరుగుతున్నాయి. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన అభిమానులు, టీడీపీ నేతలు నివాళులర్పిస్తున్నారు. నందమూరి కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఘనంగా ఎన్టీఆర్‌కు అంజలి ఘటించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద తన తండ్రికి నివాళులు అర్పించిన బాలయ్య.. మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ అంటే ఒక శక్తి.. తెలుగువారి ఆరాధ్యదైవం. సాధారణ రైతు కుటుంబంలో పుట్టి సినీ రంగంలో మకుటంలేని మహారాజుగా, అలాగే రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడు. ఇప్పుడంతా ఎన్టీఆర్ తీసుకొచ్చిన పథకాలనే అవలంబిస్తున్నారు. చదువుకి ఆయన ఎంత ప్రాధాన్యత ఇచ్చారో అందరికీ తెలుసు. సినీ రంగంలో మకుటంలేని మహారాజుగా ఉన్న సమయంలోనే రాజకీయాల్లోకి వచ్చి.. అక్కడ కూడా పెనుమార్పుని తీసుకొచ్చారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్నిచాటి చెబుతూ.. సామాన్య ప్రజలలో సైతం రాజకీయ చైతన్యం తీసుకొచ్చారు. ఎందరినో ఆయన రాజకీయాలలోకి తీసుకొచ్చారు. ముఖ్యంగా అధికారానికి దూరంగా ఉన్న బడుగు, బలహీనవర్గాలకు పదవులు ఇచ్చి.. ఎంతగానో ప్రోత్సహించారు. ఎన్నో సంస్కరణలు, మరెన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఆయనకే సొంతం. పార్టీ నాయకులతో కలిసి తన తండ్రికి నివాళులర్పించిన బాలకృష్ణ.. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనమని, నవరసాలకు అలంకారమని చెప్పారు. ఆ మహానుభావుడు నటకు విశ్వవిద్యాలయమని తెలిపారు. ఎన్టీఆర్ స్ఫూర్తిని ఎంతోమంది అందిపుచ్చుకున్నారని వెల్లడించారు. తెలుగువారి ఆరాధ్యదైవం ఎన్టీఆర్ అని, రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడని పేర్కొన్నారు. నాన్నగారి స్ఫూర్తితో మరింతగా ప్రజలకు సేవ చేస్తాం' అని నందమూరి బాలకృష్ణ చెప్పుకొచ్చారు.

## నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు- సీఐ ధనుంజయ,..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు,



వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకుండా నడిపితే కఠిన చర్యలు తప్పవని కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతి రోజూ స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూ ట్రాఫిక్ నిబంధనల విరుద్ధంగా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోబడతాయని అన్నారు. వాహనదారులు తమ వాహనాలకు నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలపై ప్రయాణిస్తున్నారని అది చట్టరీత్యా నేరమని ఇకనైనా తమ వాహనాలకు నంబర్ ప్లేట్స్ ప్రభుత్వం నిర్దేశించిన విదంగా ఉండాలని లేని యెడల వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా తిరిగేవారిపై కఠినంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేయబడుతాయి హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనల ప్రకారం నెంబర్ ప్లేట్ వాహనాలకు బిగించుకోవాలని, కొంత మంది నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతూ అనేక నేరాలకు పాల్పడుతున్నాడని అన్నారు. అలాగే ప్రతి వాహనానికి నంబర్ స్పష్టంగా కనిపించే విధంగా నంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవాలని లేని యెడల ఎంవీ ఆక్ట్ క్రింద కేసులు నమోదు చేయబడుతాయి అని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులకు జైలు శిక్షలు పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బి.శివప్రసాద్ వున్నారు.

## చర్ల ఎంపీడీవో కనపర్తి ఈదయ్య కి వినతిపత్రం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని గొంపల్లి గ్రామ ప్రజలు మూడు నెలల కాలం పాటు ఉపాధి హామీ పనిలో కష్టపడ్డామని కష్టం చేసింది మేమైతే కష్టానికి సంబంధం లేనటువంటి వ్యక్తుల ఖాతాల్లో సొమ్మును ఎలా జమ చేస్తారని ఉపాధి హామీ పని వేతనం చెల్లింపులో అవకతవకలు జరిపిన వారిపై తక్షణమే చర్యలు చేపట్టాలని మా సొమ్మును మాకు రికవరి చేసి ఇప్పించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ చర్ల పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి పని కార్మికులు చర్ల ఎంపీడీవో కనపర్తి ఈదయ్య కి మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కొండా కౌశిక్ మాట్లాడుతూ ఉపాధి హామీ పని వేతనం చెల్లింపులో అవకతవకలు జరిపిన సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు చెప్పట్టాలని కార్మికుల కష్టాన్ని కార్మికులు నోచుకోకుండా సుమారుగా మూడు లక్షల రూపాయల సొమ్మును పక్కదారి పట్టించి కార్మికుల పొట్ట మీద కొట్టిన దుర్మార్గులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నష్టపోయిన కార్మికులకు న్యాయం చేయాలని వారు కష్టపడ్డ సొమ్మును వారికి రికవరీ చేసి ఇప్పించాలని చర్ల ఎంపీడీవో అధికారికి మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందించడం జరిగింది. కార్మికులను మోసం చేసి వారి కష్టాన్ని అదునుగా చేసుకొని వారికి రావలసిన సొమ్మును వారికి రాకుండా కాజేచేసిన దుర్మార్గులను తక్షణమే సస్పెండ్ చేయాలని అలాగే నష్టపోయిన కార్మికులకు వారి వేతనాన్ని వారికి విప్పించి న్యాయం చేయాలని లేనియెడల ఉద్యమ ఖాయమని అన్నారు. అనంతరం ఎంపీడీవో ఈదయ్య మాట్లాడుతూ కార్మికుల కష్టాన్ని తప్పుదోవ పట్టించిన దుర్మాగులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు.

## ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

నందమూరి యువసేన రాష్ట్ర నాయకులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి ఉత్సవాలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అభిమానులుచౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. దేప శ్యాంసుందర్ మాట్లాడుతూ తెలుగు రాజకీయాల్లో ప్రభంజనం సృష్టించిన మహోన్నత వ్యక్తి దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామరావు అని అన్నారు. తెలుగు ప్రజల గుర్తింపు విశ్వవ్యాప్తం చేసిన ఎన్టీఆర్ కు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ అంటే ఓ వ్యక్తి కాదని ఓ శక్తి అని,తెలుగు జాతి ఉన్నంత వరకు వారి గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా ఉంటారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ఖ్యాతిని చాటిచెప్పిన నేత ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ జీవిత విశేషాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు దేప నాగేష్,బుర్ర ముత్యాలు,పబ్బు శ్రీనివాస్, యండి సాధిక్,సిలువేరు భిక్షపతి,బోంతల మాణిక్యరావు,చిట్టంపల్లి గణేష్,చందుపట్ల సాయి నేత, బుర్ర విజయ్,గుండ్ల లింగస్వామి,అప్పీసు లింగస్వామి, సుబ్బారావు,బాతరాజు శివ కృష్ణ,బుర్ర రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## సభ్ స్టేషన్ ఉద్యోగస్తులు అర్దిక సహాయం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం డి. నాగవరం గ్రామానికి చెందిన వంపుసత్యనారాయణ( మోటార్ మెకానిక్) నెల రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. సత్యనారాయణ కుటుంబానికి మంగళవారం నాడు డి నాగవరం సబ్ స్టేషన్ కు సంబంధించిన ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ పూర్వపు మరియు ఇప్పటి ఉద్యోగస్తులు సత్యనారాయణ బార్య యాదమ్మకు ఆర్థిక సాహయం చెయ్యడం జరిగింది.

## ఘనంగా ఎన్ టీ ఆర్ జయంతి ఉత్సవాలు జరుపుకున్న తెలుగుతమ్ముళ్లు


ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి..ఇరుగు పుల్లారావు



మధిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మధిర పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చేకూరి శేఖరబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా అన్న విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించి, తదుపరి కేక్ కట్ చేసి ఎన్టీఆర్ చేసిన పథకాలను జనరంజక పరిపాలనను, తెలుగువాడి సత్తాను దేశం నలుమూలల చాటరని కొనియాడారు, పొ రుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జూన్ నాలుగు తరువాత భారీ మెజార్టీతో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించ బోతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారనిముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మదర్ తెరిస్సా సేవాసదనమున, ఆదరణ సేవా సమితి జిగుమాడు నందు,ఆర్ కె ఫౌండేషన్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ మండల అధ్యక్షుడు మార్నిడు పుల్లారావు, మధిర 14వ వార్డు కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు రంగాల రామకోటి, రాష్ట్ర తెలుగు యువత బాధ్యులు ఎలమంచిలి శివ, సీనియర్ నాయకులు గద్దం రమేష్, మేడ వెంకటేశ్వరావు, చావా శివాజీ, మొలకలపల్లి వినయ్, చెన్నాం స్వామి, గద్దం మల్లికార్జునరావు, దేవబత్తిని వెంకట్, వీరవల్లి కోటేశ్వరరావు, పాశం రామనాథం, బోనాలు ప్రసాదు, వాసిరెడ్డి ఈశ్వరరావు, గూడల్లి నాగయ్య, చేకూరి రవి, స్థిరపంగి ఆశీర్వాదం, గద్దల నరసింహారావు, చట్టు వెంకటేశ్వర్లు, వేల్పుల కొండ, వినుకొండ కృష్ణమూర్తి. తదితరులు పాల్గొన్నారు.

## 101వ నందమూరి తారక రామారావు జయంతి వేడుక

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి :



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం తెలుగు జాతి ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలలకు చాటిన మహోన్నతమైన వ్యక్తి నందమూరి తారక రామారావు నూట ఒకటవ జయంతిని మండలంలో ఎన్టీఆర్ ,బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్, నందమూరి అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందమూరి అభిమాన సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేసు లక్ష్మణ్, మాట్లాడుతు ఆనాడు నందమూరి తారక రాముడు పార్టీ స్థాపించిన రోజుల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు వెనుకబడి ఉన్నారని పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి సామాన్యుడికి రాజకీయ చైతన్యాన్ని అందించాలని మహిళలకు 33 శాతం రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో కల్పించాలని అలాగే ఆస్తిలో కొడుకులతో సమానంగా కూతుర్లకు సమాన హక్కు ఆనాడే నందమూరి తారక రాముడు కల్పించారని ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో వివిధ పార్టీల్లో రాజకీయ హోదాలు అనుభవిస్తున్న వారు మొన్నటి వరకు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ సైతం అన్నగారి అభిమానే అని ఈ సంతర్బంగా గుర్తు చేశారు . అలాంటి మహోన్నతమైన వ్యక్తి మళ్ళీ ఎప్పుడు పుడతారొ అన్నగారు అంటూ నందమూరి తారక రామారావు ని కొనియాడారు. పేదవాడికి కూడు, గూడు, గుడ్డ ,అనే నినాదంతో రెండు రూపాయలకు కిలో బియ్యం, పక్కా ఇల్లు, జనతా వస్త్రాలు నందమూరి తారక రామారావు పేద ప్రజలకు అందించారని ఆయన ఇచ్చిన స్ఫూర్తితోనే నేడు యస్ సి, ఎస్టి, బి సి, మైనార్టీ వర్గాలలో రాజకీయ చైతన్యంతో నేడు స్త్రీలు పురుషులు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయపరంగా ఎదిగా రానడంలో ఏలాంటి సందేహం లేదని అన్నారు , ఈ కార్యక్రమంలో నంచెర్ల లక్ష్మణ్ చారి, గరికపాటి రామ్ గోపాల్, యం నరసింహారెడ్డి ,సిద్ధ ఉపేందర్, కాశబొయిన మల్లయ్య, కాశాయిబొన వెంకన్న, ఫైండ్ల రాములు, కొండూజు ఉపేందర్, గరికపాటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అమాయక రైతులను మోసం చేయాలని చూస్తే సహించేది లేదు.ఎస్పీ రోహిత్ రాజు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా వ్యవసాయాధికారులు మరియు విత్తన డీలర్లతో ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విత్తన డీలర్లకు జిల్లాలో ఎవరైనా నకిలీ విత్తనాలను,నాసిరకం పురుగుల మందులను అమ్ముతూ రైతులను మోసం చేసే వారిపై పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. కష్టపడి కడుపు నింపే రైతులను మోసం చేస్తూ దళారులు కొంతమంది నకిలీ విత్తనాలు సరఫరా చేసి రైతులకు నష్టం వాటిల్లెలా చేస్తున్నారని. నకిలీ విత్తనాల సరఫరా,నాసిరకం ఎరువుల కొనుగోలు. విక్రయాలపై ఇకపై మరింత కఠినంగా వ్యవహరిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో పోలీసు,వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తూ పక్కా సమాచారంతో ఎవరైనా నకిలీ విత్తనాల సరఫరా,విక్రయాలు జరిపితే వారిపై దాడులు నిర్వహిస్తామని ఈ సంధర్భంగా హెచ్చరించారు,అట్టి వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నకిలీ విత్తనాలను అరికట్టడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను నియమించామని. నకిలీ విత్తనాలను పూర్తిస్థాయిలో నిర్మూలించడానికి ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేశామని తెలిపారు. నకిలీ విత్తనాలను,ఎరువులు,నాసిరకం మందులను ముందుగా గుర్తించి,కట్టడి చేయడం,వారు ఎక్కడి నుండి సరఫరా చేస్తున్నారనే సమాచారాన్ని సేకరించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాల పట్ల ప్రతి ఒక్క రైతు



అప్రమత్తంగా ఉండాలని జిల్లాలో నకిలీ విత్తనాల గురించి ఎటువంటి ముందస్తు సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

## కీ,శే, బి.వి. రావు గారి జ్ఞాపకార్ధం సీలింగ్ ఫ్యాన్,రెండు కుర్చీ లు వితరణ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ప్రముఖ రంగస్థల నటులు, రచయిత,దర్శకులు కీ,శే, బి.వి. రావు గారి జ్ఞాపకార్ధంగా. వారి కుమారులు బి.వి.ప్రతాప్, బి.వి.సంపత్ మరియు కుటుంబ సభ్యులు. స్థానిక గ్రంథాలయానికి వచ్చే పాఠకులు,విద్యార్థుల కోసం ఒక సీలింగ్ ఫ్యాన్,రెండు కుర్చీలను మంగళవారం వితరణగా లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు నీలి ప్రకాష్ చేతులమీదుగా గ్రంథ పాలకులు వంశీకృష్ణ కు అందజేశారు. అలాగే దాతలు బి.వి సోదరులు గ్రంథాలయంకు వచ్చిన పాఠకులకు మిఠాయిలు - పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి రామాంజనేయులు, గాదె సుధాకర్, శిరిపురపు శివ, దొడ్డ ప్రభుదాస్, పొనగంటి కృష్ణ, బండి వేణు, పాశికంటి సంతోష్, అంకాల శ్రీను, జగన్నాథం, రంగు నర్సింహమూర్తి, హైకోర్టు న్యాయవాది దోమల శరత్ తదితరులు పాల్గొన్నారు.

## చర్ల మండలంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

నందమూరి తారక రామారావు మే 28, 1923 – జనవరి 18, 1996ఒక గొప్ప నటుడు, ప్రజానాయకుడు. తెలుగువారు “అన్నగారు” అని అభిమానంతో పిలుచుకొనే ఎన్.టి.రామారావు తెలుగు, తమిళం, హిందీ,గుజరాతీ భాషలలో కలిపి దాదాపు 303 చిత్రాలలో నటించారు. పలు చిత్రాలను నిర్మించి, మరెన్నో చిత్రాలకు దర్శకత్వం కూడా వహించాడు. అనేక పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో వైవిధ్యభరితమైన పాత్రలెన్నో పోషించి మెప్పించారు. రాముడు, కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రలతో తెలుగు వారి హృదయాలలో శాశ్వతంగా,ఆరాధ్య దైవంగా నిలచిపోయాడు. ఎన్టీఆర్ 101 వ జయంతి సందర్భంగా చర్ల మండలం లోని వారి అభిమానులు వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ తెలుగు వారి ఖ్యాతి ఖండాలు దాటే విధంగా సేవలందించిన ఎన్టీఆర్ చిరస్మనీయులు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు ఎడారి సత్యనారాయణ, లయన్ నీలి ప్రకాష్, పరుచూరి ప్రకాశరావు,రేగల్ల సుధాకర్, నల్లూరి మురళి, కాకర్ల సుందరం, ఎడ్ల సత్తిబాబు, సత్యనారాయణ, గుమ్మడి హరికృష్ణ,దొడ్డ ప్రభుదాస్, గుంటుపల్లి నర్సింహా చారి, వేములపల్లి ప్రవీణ్, పోలిన సురేష్,తేగడ బాబి, బాసిబోయిన నర్సింహారావు, జెట్టీ నర్సింహారావు,బండి వేణు,తదితరులు పాల్గొన్నారు.

## రాకేష్ రెడ్డి అధిక మెజార్టీతో గెలుపు ఖాయం.. పాశం గోపాల్ రెడ్డి .

ప్రజా గొంతుక న్యూస్, గుర్రంపోడు:

బీఆర్ఎస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి అధిక మెజార్టీతో గెలుస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.



పట్టభద్రులు అందరూ కూడా తెలివితో తిన్మార్ మల్లన్నకు చెక్ పెట్టారని, విద్యావంతుడు, మృదుస్వభావి అయిన ఏనుగుల రాకేష్ రెడ్డికి పట్టం కట్టాడానికి ఓట్లు వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూనూరు సైదిరెడ్డి, వేముల యాదయ్య, మల్లోజు నాగార్జునాచారి, మేకల నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

## బడుగుల ఆరాధ్య దేవుడు ..

# మహనీయుడు.ఎన్టీఆర్. 101 జయంతి..

**-సంజయ్ కుమార్ టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షులు**

ప్రజా గొంతుక న్యూస్:

మంచిర్యాల జిల్లా మంద వారి పట్టణంలో మంగళవారం.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్.టి.ఆర్ 101 వ జయంతి సందర్భంగా. మందమర్రి తెలుగుదేశం.పార్టీ కార్యాలయంలో సంజయ్ కుమార్ ఎన్టీఆర్ విగ్రహానికి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు

టిడిపి పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ.

ఒక్క రూపాయి కి కిలో బియ్యం ఇచ్చి దేశం లో పేదల కోసమే పని చేసిన మహానాయకుడు

సింగరేణి లో రన్నింగ్ పెట్టి 3500ఉద్యోగాలు ఇచ్చిన గొప్ప నాయకుడు మహిళకు తల్లి తండ్రిలా ఆస్థిలో సగం వాటా ఇచ్చిన గొప్పనాయకుడు

ఈ కార్యక్రమాలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి.. ఎండీ శారీఫా, పట్టణ ఇంచార్జి వాసాల సంపత మహిళ అధ్యక్షులు ఆర్ జయ రాజేశ్వర్ రావు,జూపక సంధ్య .కారం రాజు , విజయ్ గిరి శంకర్,హకీమ్, కరిడే తిరుపతి,వొదనల్ సత్యనారాయణ,మాధవ్ రావు, గిరణాల శ్రీనివాస్, హబీబ్,సుగుణ,లక్ష్మి, కమలా,భాగ్య, నరసయ్య,రజిత గోపాల్, రంగనాథ్, రాజేష్, జలీల్, చాట్ల పెల్లి రాజేష్, తదితరులు పాల్గొన్నారు





## సిఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నిడమనూరు మండలం వెనిగండ్ల గ్రామం యువత

ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ //నల్లగొండ జిల్లా//

నాగార్జున సాగర్ నియోజక వర్గం// నిడమనూరు మండలం//వెనిగండ్ల//తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డిని హైదరాబాద్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా పలువురు యువకులు ఆదివారం కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు అనంతరం యువకులు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా నిడమనూరు మండలాన్ని రాష్ట్రస్థాయిలో అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెనిగండ్ల గ్రామానికి చెందిన యువత రావుల సైదులు యాదవ్ సీఎం రేవంత్ రెడ్డి (పిఏ) కారంపూడి బిక్షం కొర్ర పిడత పురుషోత్తం వీసాల బిక్షం శీలం కోటేష్ చల్ల నాగరాజు వీసాల సత్యం పాల్గొన్నారు

## టి ఎల్ యు జైపూర్ మండల అధ్యక్షునిగా పెద్దల్ల చంద్రకాంత్



**నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు కారుకూరి శ్రీనివాస్**

ప్రజా గొంతుక న్యూస్:

మంచిర్యాల జిల్లా ప్రెస్ క్లబ్ లో మంగళవారం తెలంగాణ లేబర్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కారుకూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ లేబర్ యూనియన్ ని జిల్లాలోని 18 మండలాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగానే జైపూర్ మండల అధ్యక్షునిగా జైపూర్ మండలం రామారావు పేట గ్రామానికి చెందిన పెద్ద ల్ల చంద్రకాంత్ కి నియామక పత్రాన్ని అందజేశారు.అనంతరం పెద్దల్ల చంద్రకాంత్ మాట్లాడుతూ నాపైన నమ్మకంతో నాకు జైపూర్ మండల అధ్యక్షునిగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు శివరాజ్ కి జిల్లా అధ్యక్షులు కారుకూరి శ్రీనివాస్ కి ధన్యవాదాలు తెలిపారు. కార్మికుల సమస్యలపై పోరాటాలు చేసి కార్మికుల హక్కులను కాపాడుతానని తెలిపారు ఈ కార్యక్రమంలో సానిగారపు నవీన్, అమరగొండ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన ఎమ్మెల్యే వివేక్ కి.ఘన స్వాగతం



ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల జిల్లా మంగళవారం ఇటీవల అమెరికా పర్యటన ముగించుకుని శంషాబాద్ ఎయిర్పోర్టులో చేరుకున్న సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు వివేక్ వెంకటస్వామికి శాలువతో సత్కరించి పుష్పగుచ్చాలిచ్చి స్వాగతం పలికిన ప్రభుత్వ మాజీ విప్ నల్లాల ఓదెలు కాంగ్రెస్ నాయకులు పి రఘునాధ రెడ్డి దుర్గం నరేష్ పైడి మల్ల నర్సింగ్ తదితర కాంగ్రెస్ నాయకులు స్వాగతం

## ఘనంగా ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // చర్ల //

చర్ల మండల కేంద్రంలో నందమూరి తారక రామారావు 101వ జన్మదిన వేడుకల సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించిన రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు మరియు అభిమానులు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారకరామారావు గొప్ప నటుడు, ప్రజా నాయకుడు వివిధ భాషల్లో కలిపి దాదాపు 303 చిత్రాలలో నటించి పలు చిత్రాలను నిర్మించి మరెన్నో చిత్రాలకు దర్శకత్వం వహించిన గొప్ప నాయకుడు అనేక పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో వైవిధ్యభరితమైన పాత్రలు ఎన్నో పోషించి తెలుగు జాతిని మెప్పించి 9 నెలల్లో తెలుగుదేశం పార్టీ స్థాపించి ముఖ్యమంత్రి అయినటువంటి ఏకైక వ్యక్తి మన నందమూరి తారక రామారావు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో రైతులపై లాఠీచార్జి..

# గువ్వల బాలరాజు రియాక్షన్ ఇదే..!

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అదిలాబాద్‌లో రైతుపై లాఠీచార్జి ఘటనపై బీఆర్ఎస్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఘాటుగా స్పందించారు. ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. రైతన్నలపైన దాడి చేసిన ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో రైతన్నల పైన దాడులు జరుగుతుంటే ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం, ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉండడం సిగ్గుచేటు అని నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మండిపడ్డారు. రాజకీయాలు పక్కన పెట్టి రైతన్నల సమస్యలను పట్టించుకోవాలని ముఖ్యమంత్రికి సూచించారు. ఐదు నెలల్లోనే రాష్ట్రం వ్యవసాయ సంక్షోభంలో కూరుకుపోవడం ముమ్మాటికి ప్రభుత్వ పరిపాలన వైఫల్యమే అన్నారు. రాష్ట్రంలో రైతన్నల సమస్యలపైన ముఖ్యమంత్రి వెంటనే ఒక ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతన్నల పైన లాఠీచార్జ్ చేసిన అధికారుల పైన కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు డిమాండ్ చేశారు. రైతన్నలపైన ప్రభుత్వం దాడులు చేస్తే బీఆర్ఎస్ పార్టీ ఊరుకోదని హెచ్చరించారు. విత్తనాల కోసం బారులు తీరిన రైతన్నలపై లాఠీచార్జ్ అత్యంత దారుణం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది రైతన్నలపైన ప్రభుత్వ దాడి అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లో రాష్ట్ర వ్యవసాయ రంగం, రైతన్నల పరిస్థితి పూర్తిగా దిగజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతన్నలకు కావాల్సిన సాగునీటి నుంచి మొదలుకొని, రైతుబంధు పెట్టుబడి సహాయం వరకు, చివరికి కనీసం విత్తనాలు అందించలేని దుర్మార్గపూరిత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మార్పు తెస్తాం, ప్రజా పాలన అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ రైతన్నలపైన లాఠీఛార్జ్ పేరుతో దాడులు చేయడమే మార్పా అని నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రశ్నించారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగం ఎలాంటి ఆందోళన పడకుండానే విత్తనాలు, ఎరువులు, 24 గంటల ఉచిత విద్యుత్తు ఇలా తమకు కావాల్సిన అన్నింటిని సాఫీగా అందుకున్నదని తెలిపారు. కేవలం 5 నెలల్లోనే పరిస్థితి పూర్తిగా తారుమారు అయిందన్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వ పరిపాలన వైఫల్యం అని నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మండిపడ్డారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రైతన్నలు పండించిన ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైంది, మరోవైపు విత్తనాలు కూడా అందించలేని నిస్సహాయ స్థితికి చేరుకుందని అయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలపై చేసిన లాఠీ చార్జ్ పట్ల వెంటనే



క్షమాపణ చెప్పాలి అని గువ్వల డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, వ్యవసాయ వ్యవసాయ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ఈ సందర్భంలో, ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారం పేరిట, ఢిల్లీ పర్యటన పేరిట రైతాంగాన్ని పట్టించుకోకపోవడం పట్ల సీరియస్ అయ్యారు. ఇప్పటికైనా రాజకీయాలు పక్కన పెట్టి రైతు సమస్యలపైన దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు వ్యవసాయ శాఖ మంత్రి రాష్ట్రంలో విత్తనాల కొరత, పంపిణీ, ప్రభుత్వ వైఫల్యంపైన వెంటనే ఒక ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి రైతన్నల కష్టాలు తొలగించాలని గువ్వల డిమాండ్ చేశారు. మంగళవారం రైతన్నల పైన లాఠీ చార్జ్ చేసిన పోలీస్ అధికారుల పైన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రైతన్నలపైన ప్రభుత్వం ఇలా లాఠీ చార్జీల పేరుతో దాడులకు పాల్పడితే ఊరుకునేది లేదని... రాష్ట్ర రైతన్నలకు అండగా ఉంటామని, అవసరమైతే పార్టీ తరపున విస్తృతమైన నిరసనగా కార్యక్రమాలకు పిలుపునిస్తామని నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రభుత్వానికి హెచ్చరించారు.

## బొల్లెద్దు సంధ్య పుట్టినరోజు వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

చనిపోయేంతవరకు అనాధలకు అభాగ్యులకు సేవ చేయడమే లక్ష్యంగా ఎంతోమంది నిరాశ్రయులకు అభాగ్యులకు తోడుగా తనకు తోచిన విధంగా సహాయం అందిస్తూ సామాజిక సేవలో నేను సైతం అంటూ ఒక మహిళ నిస్వార్ధంగా సేవ చేస్తున్నారు..

స్టేషన్ మాస్టర్ కీర్తిశేషులు బొల్లెద్దు బిక్షం ,విజయ్ కుమారి కుమార్తె బొల్లెద్దు సంధ్య పుట్టినరోజు వేడుకలు అనాధలు అభాగ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో మహోన్నతమైన అన్నదానం నిర్వహించి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. అదేవిధంగా మదర్ తెరిసా వికలాంగుల సేవాసదనంలో 25 కేజీల బియ్యం మరియు మధిర ఆర్టీసీ బస్సు ప్రాంగణంలో మజ్జిగ వితరణగా అందజేశారు. అలాగే భిక్షాటన చేసుకునే పేదవారి మధ్య కేకు కత్తిరించి అనంతరం స్వీట్స్ పండ్లు అందించారు. ఈ సందర్భంగా పలు అనాధ ఆశ్రమాలలో నిరాశ్రయులైన చిన్నపిల్లల మధ్య సేవా కార్యక్రమాలు నిర్వహించిన బొల్లెద్దు సంధ్య ని పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.

## వలస ఆదివాసి భూములు ప్లాంటేషన్ పనులు మానుకోవాలి



ప్రజాగొంతుక మే 28 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి :

ములకలపల్లి మండలం తోగ్గూడెం గ్రామం లో సాగు భూముల్లో ప్లాంటేషన్ పనులు చేపట్టొద్దని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు పోతుగంటి లక్ష్మణ్ మంగళవారం నాడు తోగూడెం గ్రామంలో జరిగిన వలస ఆదివాసీల సమావేశంలో ఆయన మాట్లాడారు.చత్తీస్గఢ్ నుండి ఆదివాసీలు ఈ ప్రాంతానికి వలస వచ్చి 30 సంవత్సరాలు దాటుతుందన్నారు అని పోడు భూములు సాగు చేసుకుంటూ ఇక్కడే జీవనం సాగిస్తున్నందున వారికి అటవీ హక్కుల హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇప్పటికీ అటవీ అధికారులు వారి భూములు ప్లాంటేషన్ పనులు చేపట్టేందుకు సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తుందని,ఇలాంటి చర్యలను వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు.ఆదివాసీలు సాగు చేసే భూములు ప్లాంటేషన్ పనులు చేపట్టవద్దని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వాల అసమర్థత మూలంగా నేటికీ వలస ఆదివాసి జీవితాల్లో చీకటి అలుముకుందని ఆవేదన వ్యక్తం చేశారు.తోగూడెం గ్రామంలో నివాసం ఉంటున్న వలస ఆదివాసీల భూముల్లో అటవీ అధికారులు ప్లాంటేషన్ పనులు చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఇలాంటి ప్రజా వ్యతిరేక పనులను మానుకోవాలని అటవీ శాఖను కోరారు.కార్యక్రమంలో ఆదివాసి జీవన విధానం నాయకులు క్రాంతి,సోయం బాపూరావు,తాటి రవి,ఎర్రగోళ్ల రామారావు మరియు బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి విత్తనాల కోసం వచ్చిన రైతుల పైన ఎలాంటి లాఠీ ఛార్జ్ జరగలేదు. ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ :



మంచిర్యాల జిల్లా మంగళవారం అదిలాబాద్ జిల్లా కేంద్రంలో పత్తి విత్తనాల కోసం రైతులు పడే ఇబ్బందులపై మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ.విత్తనాల కోసం భారిగా రైతులు తరలి వచ్చింది వాస్తవమే.రైతులు అధైర్య పడవద్దు. ప్రతీ రైతుకు కావాల్సిన విత్తనాలను అందిస్తాం.రైతుల పక్షాన నిలిచే పార్టీ కాంగ్రెస్ ఒక్కటే.ప్రతీ రైతుకు పత్తి గింజల అందిస్తాం.రైతుల పై లాఠీ ఛార్జ్ అంటూ బీ ఆర్ ఎస్, బీజేపి నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు.అన్నదాతకు అండగా ఉంటాం.విత్తనాల కోసం రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదు. అందుబాటు లో ఉన్నాయి. విత్తనాలు ఉన్నాయని ప్రేమ్ సాగర్ రావ్ పేర్కొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు సిఐ సుబ్బారెడ్డి




ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, ఆరుగాలం శ్రమించి రైతులు పంటలు పండిస్తారని అలాంటి రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. విధిగా కంపెనీ విత్తనాలను విక్రయించాలని ప్రతి విత్తనం బస్తాకు విధిగా బిల్లును అందించాలని ఎట్టి పరిస్థితిలో బిల్లులు లేకుండా విక్రయించవద్దని అలాగే తప్పకుండా కంపెనీ విత్తనాలను విక్రయించాలని తాము నిత్యం తనిఖీలు నిర్వహిస్తామని, తనిఖీలలో పట్టుపడితే షాప్ లైసెన్స్ సీజ్ చేయడంతో పాటు దుకాణం యజమానిపై విక్రయించిన విత్తనాలపై కేసులు నమోదు అవుతాయని, ఎట్టి పరిస్థితిలో నకిలీ విత్తనాలను విక్రయించద్దని అన్నారు. అనంతరం ప్రతి ఒక్కొక్క షాపును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రావణ్ కుమార్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

గొంతుక మే 28(చెన్నూర్)



చెన్నూర్ మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో మరియు జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నటువంటి ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జిమిడి గోపాల్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా తోకల పేరుతో ఇష్టం వచ్చినట్లుగా ఒలంపాడ్,ఐఐటి,డీజీ, టాలెంట్,మోడల్,ప్రైమ్,ఇంటర్నేషనల్,పలు రకాల పేర్లతో విద్యార్థులను విద్యాతో తల్లిదండ్రులను మాయమాటలతో మోసం చేస్తూ అడ్మిషన్లు చేయించుకుంటున్నటువంటి ప్రైవేట్ పాఠశాల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.అదేవిధంగా కనీస సౌకర్యాలు లేకుండ పుట్టగొడుగుల్లా పాఠశాలను ఏర్పాటు చేస్తూ,అక్రమంగా అడ్మిషన్లు చేసయించుకుంటు,విద్యార్థుల ను వారి తల్లిదండ్రులను మోసంచేస్తున్నారు.ఇలాంటి పాఠశాలల పైన ఉన్నత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తునం.లేనియెడల అన్ని విద్యాసంఘాలు కలుపుకొని మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతమని,హెచ్చరిస్తునాంని గోపాల్ తెలిపారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్లు ప్రతినిధి. మంద అశోక్



బోనకల్ మండల కేంద్రం లో తెలుగు ప్రజల ఆరాధ్య దైవం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకు అధ్యక్షుడు,నట సార్వభౌమ, పద్మశ్రీ అవార్డు గ్రహీత స్వర్గీయ నందమూరి తారకరామారావు 101వ జన్మదిన వేడుకలను మండలధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచటం జరిగినది. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ ఆనాటి రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశ్యం తో తెలుగుదేశం పార్టీ ని స్థాపించి కేవలం 9 నెలల్లో అధికారం చేపట్టి, జనతా వస్త్రాలు, కిలో రూపాయి బియ్యం, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు,ఆడవారికి సమాన హక్కులాంటి లాంటి కొత్త పథకాలకి శ్రీకారం చుట్టారని, బీసీలకు రాజకీయ ప్రవేశం కల్పించి చట్టసభల్లో సముచితస్థానం కల్పించారని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పరిపాలన కొనసాగించి ప్రజాసేవలో తరించారని కొనియాడారు తెలుగుజాతి ఉన్నంతవరకు తెలుగు ప్రజలు ఎన్టీఆర్ ని మర్చిపోరని భవిష్యత్ తరాల వారికి ఎన్టీఆర్ గొప్పతనం గురించి వివరించాల్సిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తుళ్లూరు కొండలరావు సాదినేని శివరామకృష్ణ,మండేపూడి గోర్కె, ఏసుపోగు నాగేశ్వరరావు ,తూము పురుషోత్తం, మామిళ్ళ నరసింహారావు,మామిళ్ల కొండలరావు,చేబ్రోలు జనార్ధన్ రావు, బొగ్గవరపు రామచంద్రయ్య, కంచర్ల చిన్నప్ప కంచేటి వెంకటేశ్వర్లు పులగం హనుమంతరావు ఏనుగు శంకర్ బంధం అనిల్ కుమార్ బంధం హుస్సేన్,గుడారి వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల




గత ప్రభుత్వంలో సీఎంగా వ్యవహరించినటువంటి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మరియు మాజి మంత్రులు కేటీఆర్ గారు హరీష్ రావు ఫోన్ టాంపింగులకు పాల్పడి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఫోన్ ట్యాప్ చేసి కోరుట్ల నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి 2023 నవంబర్లో జరిగినటువంటి ఎన్నికలలో మా యొక్క అడుగులను గుర్తిస్తూ మేము ఎవరెవరిని కలుస్తున్నామో వారందరినీ ముందే హెచ్చరిస్తూ మాజి ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు మరియు ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మా కదలికలను ముందే గుర్తిస్తూ వారి యొక్క అనుచరులను మేము కలుస్తున్నాం అన్న పక్కా సమాచారంతో వారందరినీ కూడా ముందే కలిసి కోట్ల సంచులు గుమ్మరిస్తూ బాండ్ పేపర్లు రాయించుకుంటూ ప్రజలను కౌన్సిలర్లను,

నాయకులను, మండల స్థాయి నాయకులను,

గ్రామస్థాయి నాయకులను, ప్రలోభాలకు గురి చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫోన్లను టాంపింగ్ చేస్తూ వాట్సాప్ ట్విట్టర్ ఇన్స్టాగ్రామ్ ఫేస్బుక్ లాంటి ఫేక్ ఐడి లను సృష్టించి నర్సింగరావు నైతికతను దెబ్బతీసే విధంగా వాళ్ళు ఆనాడు వ్యవహరించారు.మేము కోరుట్ల నియోజకవర్గంలో ఆనాడు ఎన్నికలలో ఎవరిని కలుస్తున్నామో పక్క సమాచారంతో వాళ్లు ముందస్తుగా మా ఫోన్లన్నీ టాంపింగ్ చేసి వాళ్లు మా ఓటమికి కారణమయ్యారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు ఫోన్ ట్యాంపింగ్ చేయడం వల్లనే కోరుట్ల నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయారని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, హరీష్ రావు కేటీఆర్ ప్రస్తుత నియోజకవర్గం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఈ ఫోన్ ట్యాంపింగ్ వ్యాహారంలో ఎవరైతే కీలక పాత్రధారులు సూత్రధారులు ఉన్నారో వాళ్ళందర్నీ ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి వారికి కఠినంగా శిక్షలు పడే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డిని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్ కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి బీసీ సెల్ మండల అధ్యక్షులు ముక్కెర లింబాద్రి మండల ఎస్సి సెల్ అధ్యక్షులు మంతెన గంగానర్సయ్య కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బొల్లె నర్సయ్య కిసాన్ సెల్ జిల్లా ప్రధానకార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్ ఎంపీటీసీ లు కృష్ణారెడ్డి నర్సయ్య రమేష్ సురేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తోట నర్సయ్య గడ్డం మల్లారెడ్డి మగ్రిపెల్లి జనార్దన్ బిట్కూ సహాదేవ్ ఆర్మూరి గంగాధర్ తుక్కారం జక్కుల రాజన్న వెంకటి యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి సరికేల్లా నరేష్ యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు సైదు గంగాధర్ ఆశిరెడ్డి రాజేశం ,తెలు రాజ్ కుమార్ యం.డి రహీం ,రాజు అశోక్ శ్రీను నాగునూరి గంగాధర్ అజయ్ రెడ్డి వెంకట్ నవీన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చర్ల మండల త్రికూట దేవాలయ ప్రధమ వార్షికోత్సవ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రం లోని త్రికూట దేవాలయాల నందు ప్రధమ వార్షికోత్సవము సందర్భంగా 29-5-2024 షష్టి, బుధవారం రోజు ఉదయం ఆరు గంటలకు మంగళ వాయిద్యాలు, శ్రీ లక్ష్మీగణపతి, శ్రీ వాసవికన్యకాపరమేశ్వరి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి,శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామివార్లకు పంచామృత అభిషేకములు,ఏడు గంటలకు పట్టు వస్త్రముల సమర్పణ,తొమ్మిది గంటలకు అష్టోత్తర పూజా కార్యక్రమములు, శ్రీ లక్ష్మీగణపతి హోమములుఅనంతరం పూర్ణాహుతి కార్యక్రమములుమధ్యాహ్నం 12-00 గంటల నుండి అన్నదాన కార్యక్రమాలు జరుగును.

సాయంత్రం ఐదు గంటలకు గ్రామోత్సవము ఊరేగింపు కార్యక్రమము కావున యావన్మంది భక్తులు విచ్చేసి అమ్మవార్ల, స్వామివార్ల, తీర్థ ప్రసాదములను స్వీకరించి అమ్మవార్ల, స్వామివార్ల, కృపకు పాత్రులు కాగలరని శ్రీ త్రికూట దేవాలయ కమిటి-చర్ల, కోరుకుంటున్నారు.దేవాలయ అభివృద్ధికి భక్తులు ధన,వస్తు,ద్రవ్య రూపేణ విరివిగా విరాళములు ఇచ్చి అమ్మవారు, స్వామివార్ల కృపకు పాత్రులు కాగలరని కమిటీ సభ్యులు కోరుతున్నారు.

# తెలంగాణ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలి

### -మంత్రి ఉత్తమ్, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి కు వినతులు

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం





తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న ఆధ్వర్యంలో హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వెంటనే గెజిట్ విడుదల చేయాలని కోరారు.నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్ళారు. నాయి బ్రాహ్మణులను ఆదుకోవాలని కోరారు.

రానున్న విద్యా సంవత్సరంలో నాయి బ్రాహ్మణ విద్యార్థులకు ఉపాధి రంగాలలో ప్రోత్సాహకాలు కల్పించాలని కోరారు.ఈ భేటీలో తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బాధ్యులను శిక్షించాలి

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్**

**ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల**



గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ రావు ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడి గత అసెంబ్లీ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఓటమికి కారణం అయిన వారిని గుర్తించి వెంటనే కఠినంగా శిక్షించాలని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు ఇలాంటి సిగ్గుమాలిన వ్యవహారానికి పాల్పడడం దురదృష్టకరమన్నారు ఇందులో భాగంగా మంగళవారం కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు నివాసం జువ్వాడి భవన్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో జువ్వాడి నర్సింగరావు ఫోన్ ట్యాపింగ్ చేయడమే కాకుండా కోరుట్ల నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి 2023 నవంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతల కదలికలను ముందుగానే గుర్తిస్తూ వారి యొక్క అనుచరులను అడుగడుగున భయభ్రాంతులకు గురి చేసిన కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ లు డబ్బులు ముట్ట చెప్పుతూ బాండ్ పేపర్లు రాయించుకుంటూ ప్రజలను కౌన్సిలర్లను నాయకుల బలవంతంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫోన్లను ట్యాపింగ్ చేస్తూ వాట్సాప్ ట్విట్టర్ ఇంస్టాగ్రామ్ ఫేస్బుక్ లాంటి ఫేక్ ఐడి లను సృష్టించి జువ్వాడి నర్సింగారావు నైతికతను దెబ్బతీసే విధంగా వాళ్లు ఆనాడు వివరించడం జరిగిందని కోరుట్ల నియోజకవర్గంలో ఆనాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ ఎన్నికల్లో ఎవరిని కలుస్తున్నారో పక్కా సమాచారంతో వాళ్లను ముందస్తుగా వారి ఫోన్ లను ట్యాపింగ్ చేసి కాంగ్రెస్ పార్టీ ఓటమికి కారణమయ్యారు గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు ఫోన్ ట్యాపింగ్ చేయడం వల్లే కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం జరిగిందని దీనికి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మాజీ మంత్రులు హరీష్ రావు కేటీఆర్ కోరుట్ల ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ రాజీనామా చేయాలన్నారు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పాత్రధారులు సూత్రధారులు ఎవరైతే ఉన్నారో వాళ్ళందర్నీ ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి వారిని కఠినంగా శిక్షపడే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుకుంటున్నామన్నారు అనంతరం వారు ఆర్డిఓ ను కలిసి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పాల్గొన్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కోరినట్లు తెలిపారు ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కొంతం రాజం పెరుమాండ్ల సత్యనారాయణ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీమ్ ఏలేటి మహిపాల్ రెడ్డి మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం మోర్తాడ్ లక్ష్మీనారాయణ ఎండిఅన్వర్ లోకిని వెంకీ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘ లింగం పట్టణ ప్రధాన కార్యదర్శి నజ్జు మ్యాకల నర్సయ్య ఎంబేరి సత్యనారాయణ చిటిమెల్లి రంజిత్ గుప్త మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వసీం మాజీ కౌన్సిలర్ ఖయ్యూమ్ పసుల కృష్ణ ప్రసాద్ తుపాకుల బాజన్న మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎం డి రజి ఏఆర్ అక్బర్ సోగ్రాభి చిట్యాల లక్ష్మీనారాయణ బలిజ శివ వోలపు రాజేష్ గ డే ల అశోక్ దండిక కిషోర్ చిట్యాల సందీప్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిషేదిత నకిలీ పత్తి విత్తనాలు పట్టుకొన్న సిపి టాస్క్ ఫోర్స్ పోలీసులు

**ఇద్దరు నిందితుల అరెస్ట్..**

**5.5 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు స్వాదీనం, వాటి విలువ 16,50,000/-**



ప్రజా గొంతుక న్యూస్:

మంచిర్యాల జోన్ లోని చెన్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల బతుకమ్మ వాగు వద్ద కర్ణాటక నుండి మహారాష్ట్ర తరలిస్తుండగాఐచర్ వ్యాన్ ను ఆపి వారిని తనిఖీ చేయగా వ్యాన్ లో పైన ఉల్లిగడ్డ బస్తాలు వేసుకొని వాటి క్రింద సుమారు 16,50,000/- విలువైన 5.5 క్వింటాళ్ల ప్రభుత్వ నిషేధిత (బిటి-3) నకిలీ విత్తనాలు రవాణా చేస్తున్న సొల్లు పెద్దయ్య, సొల్లు హరి కుమార్ అట్టి పత్తి విత్తనాలు సుబ్బారావు, గుంటూరు అనే వ్యక్తి వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి అమాయకపు రైతులకు ఎక్కువ ధరకు అమ్ముట కొరకై తీసుకువెళ్తున్నానని తెలిపారు . ఇట్టి వ్యక్తులపై సెక్షన్ 420 34 ఐపీఎస్ సెక్షన్ల , ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారునిందితుల వివరాలుసొల్లు పెద్దయ్య సురేష్ , వయస్సు 36 వ్యాన్ ఓనర్ మరియు డ్రైవర్, లక్షత్ పెట్ మండలం కొత్తూరు సొల్లు హరి కుమార్ వయస్సు 26 సంవత్సరాలు.క్లీనర్, స్వాధీన చేసుకొన్న వాటి వివరాలు 5.5 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు, 180000/- నగదు,

3 సెల్ ఫోన్లోఐచర్ వ్యాన్ టీఎస్ 19. టి 3447.తదుపరి విచారణ నిమిత్తం నిందితులు నకిలీ పత్తి గింజలను సరఫరా చేయడానికి ఉపయోగించిన ఐచ్చర్ వ్యాన్ నకిలీ పత్తి విత్తనాలను స్వాదీన పర్చుకొని, నిందితులను చెన్నూర్ పోలీస్ పోలీస్ స్టేషన్కు తరలించినారునకిలీ విత్తనాలను మరియు అక్రమ రవాణా చేస్తున్న వారిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన టాస్క్ ఫోర్స్ అధికారులకు సిబ్బందికి సీపీ శ్రీనివాసులు రివార్డ్ లు అందజేయడం జరిగింది.ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు చెన్నూరు టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్, చిన్ను అగ్రికల్చర్ ఏవో గ్లాడ్సన్ పాల్గొన్నారు.

# సాయిబాబా ఫ్యామిలీ రెస్టారెంట్ ను తనిఖీ చేసిన అధికారులు.!





**బిర్యానీ శ్యాంపిల్ సేకరణ..!**

**వంటగది శుభ్రంగా లేకపోవడంతో కేసు నమోదు చేసిన అధికారులు!**

**షాద్ నగర్ ప్రజా గొంతుక ప్రతినిధి:**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని సాయిబాబా రెస్టారెంట్ హోటల్లో మండి బిర్యాని తిని ఆసుపత్రి పాలైన కుటుంబం, అని తెలిసిందే. వెలుగులోకి తెచ్చిన కేవలం 6 గంటల వ్యవధిలోనే రంగారెడ్డి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారుల బృందం రంగంలోకి దిగింది రంగారెడ్డి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఉదయ్ కిరణ్ బృందం సాయిబాబా హోటల్ ను తనిఖీ చేసి వంట సామగ్రి పరిశుభ్రంగా ఉందా లేదా అని తనిఖీలు నిర్వహించారు. మరియు బిర్యానీ శాంపిల్ని సేకరించి స్వాధీనం చేసుకున్నారు వంట గది పరిశుభ్రంగా లేకపోవడంతో కేసు నమోదు చేశారు అధికారులు కలుషిత ఆహారం తిని ఎనిమిది మందికి అస్వస్థత గురై శంషాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కథనాలను వెలుగులోకి తేవడంతో వెంటనే అధికారుల అధికార యంత్రాంగం స్పందించింది రంగంలోకి దిగిన అధికార బృందం సాయిబాబా ఫ్యామిలీ రెస్టారెంట్ ను పూర్తిగా తనిఖీలు చేసి బిర్యాని నీ శ్యాంపిల్ తీసుకున్నారు కలుషిత ఆహారంపై విచారణ జరిపి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని బాధితులకు భరోసా ఇచ్చరు. ఇదే క్రమంలో అధికారులు ముందు బాధితులు తముపడ్డ ఇబ్బందులు ఆస్పత్రి పాలైన సమస్యలను చెప్పుకున్నారు..

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం:



మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ పుట్టినరోజు సందర్భంగా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల సెంటర్లో కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ పాలేరు నియోజకవర్గం ఇన్చార్జి,సీనియర్ నాయకులు కొండబాల కరుణాకర్ కూసుమంచి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మందపల్లి కోటేశ్వరరావు కూసుమంచి ఎంపీటీసీ మాదాసు ఉపేందర్. టిడిపి సీనియర్ నాయకులు గోపి వెంకటన్న జిల్లా మహిళా నాయకులు చుండూరు రాజేశ్వరి తుళ్లూరి భాస్కరరావు రామనాథం డాక్టర్ ఇంటూరి నాగరాజు చౌదరి బెల్లం మురళీకృష్ణ గోవింద్ ఎల్లయ్య ఉప్పల ఉదయ్ అడప శివ వీరన్న కొండపల్లి ప్రధాన కార్యదర్శి నల్లమసు మల్లయ్య. కృష్ణ ప్రసాద్ నాగేశ్వరరావు పిట్టయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన రైతులు



**వలిగొండ మే 28 ప్రజా గొంతుక ప్రతినిధి**

వలిగొండ మండలంలోని భీమ లింగం కత్వ గేట్లు చెడిపోవడంతో వాటి స్థానంలో మూడు నూతన గేట్లను ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు

## నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ ......
## అరెస్ట్ అయిన సబ్ రిజిస్ట్రార్......




**మనోహరాబాద్ 28మే(ప్రజా గొంతుక)**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కూచారం గ్రామంలోని ఓ ప్లాట్ కు నకిలీ డాక్యుమెంట్ లను తయారు చేసిన వ్యక్తులను,రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్లను మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు స్థానిక ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తెలిపారు.వివరాలలోకి వెళితే హైదరాబాద్ కు చెందిన మల్లవరపు అరుణ్ కుమార్ అనే వ్యక్తి మరో 8 మందితో కలిసి హైదరాబాద్ మోతీనగర్ కు చెందిన సురావజ్జుల సత్యనారాయణ మూర్తి,అతని భార్య స్వాతిలకు మండలంలోని కూచారం శివారులోని సర్వే నెం. 225,226లో వెయ్యి గజాల స్థలాన్ని రూ.80 లక్షలకు నకిలీ పత్రాలు సృష్టించి విక్రయించారు.అయితే ఆ భూమి అప్పటికే అసలు యజమాని దుర్గ అనే మహిళ పేరిట రిజిస్ట్రేషన్ జరిగి ఉంది.నిందితులు హైదరాబాద్ రాంనగర్ కు చెందిన లక్ష్మీ అనే మహిళలకు డబ్బు ఎర చూపి, లక్ష్మి ఆధార్ కార్డును దుర్గగా మార్ఫింగ్ చేసి సత్యనారాయణ అతని భార్య స్వాతిలకు లక్ష్మి చేత రిజిస్ట్రేషన్ చేశారు.సురావజ్జుల సత్యనారాయణ మూర్తి లింక్ డాక్యుమెంట్ లో కోసం ఆరా తీయగా, అమ్మిన వ్యక్తులు పొంతన లేని సమాధానాలు ఇవ్వడంతో,అనుమానం వచ్చి తాము కొనుగోలు చేసిన ప్లాట్ వద్దకు వెళ్ళగా,ఆ స్థలం వేరే వ్యక్తుల పేరుతో బోర్డు ఉండటంతో అసలు విషయం బయటపడింది.దీంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు సత్యనారాయణ గత నెలలో పోలీసులకు ఫిర్యాదు చేయగా,విచారణ చేపట్టిన పోలీసులు పిట్ల సాయి కుమార్, వేముల ప్రభాకర్, నంగునూర్ లక్ష్మి,తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ సనత్ నగర్ రమణలను మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు.

## గుట్కా ప్యాకెట్ల పట్టివేత



**సుమారు రెండు లక్షల విలువ గుట్కా పట్టివేత**

**షాద్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ శరత్ కుమార్**

షాద్ నగర్/ ప్రజా గొంతుక ప్రతినిధి

షాద్ నగర్ నియోజకవర్గంలో సుమారు రెండు లక్షల విలువ గల గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నట్లు ఎస్సై శరత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గుట్కా ప్యాకెట్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శరత్ కుమార్ తెలిపారు.మంగళవారం తనిఖీలు నిర్వహిస్తుండంగా సుమారు రెండు లక్షల విలువ గల గుట్కా,తంబాకు ప్యాకెట్లు లభించినట్లు తెలిపారు.ఈ సందర్బంగా ఎస్సై మాట్లాడుతూ...గుట్కా,తంబాకు ఎవరైనా అక్రమంగా విక్రయిస్తే కఠినమైన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు వారు తెలిపారు.

## వేసవికాలంలో ఉచిత త్రాగునీరు - మజ్జిగ పంపిణీ



షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

గత 3 నెలలుగా శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో స్వచ్ఒంగ పరిగి రోడ్లలోని పోచమ్మ గుడి పక్కన 3 నెలల నుండి మంచినీరు 2నెలలు నుండి దాతల సహకారంతో మజ్జిగ సర్పరా చేస్తు పాదాచార్యులు అందరికీ దాహాన్ని తీర్చడం, ఆలోచన యువతలో స్వచ్ఛందంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయుటలో ముందు ఉండాలని .నీటితోపాటు మజ్జిగ వల్ల వేసవి తాపానికి ఊరట కలగడంతో పాటు ఆరోగ్యానికి కూడా మంచిదని ఉచితంగా సరిపడా చేయడం అభినందనీయం, ఇకముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో స్వచ్ఛందంగా నిలవాలని కోరుతున్నాను. స్వచ్ఛంద దాతలు ఇలాంటి మంచి కార్యానికి ఎప్పుడు సహకరిస్తారని ప్రజలకు,సేవ చేసిన వారికి భగవంతుడు వారిని ఎల్లప్పుడూ ఆపదలో ఆదుకుంటాడని నమ్మకం ఉండాలని ప్రతి కాలనీలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా అందరూ అలవర్చుకోవాలని ఆశిస్తున్నాను, చెంది మహేందర్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు.

## మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ ను కలిసిన ఎంపీపీ శ్రీశైలం గౌడ్



ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు డాక్టర్ బి శ్రీనివాస్ గౌడ్ అభిమాని కృష్ణ గౌడ్ ఇంటికి వచ్చిన నేపథ్యంలో శ్రీనివాస్ గౌడ్ ను తలకొండపల్లి ఎంపీపీ శ్రీశైలం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలతో సత్కరించారు.

## పర్మిషన్ లేని విద్యా సంస్థలను మూసివేయాలి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని,విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని,పర్మిషన్ లేని విద్యాసంస్థలను మూసివేయాలని ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు.

## అంగన్వాడి సెంటర్లో లబ్ధి పొందే వారందరికీ పౌష్టికా ఆహారం అందజేస్తాం

జిల్లా వెల్ఫేర్ అధికారి చిన్నయ్య.

ప్రజాగొంతుక న్యూస్/మే28/మంచిర్యాల జిల్లా:-



క్యాతనపల్లి మున్సిపాలిటీ రెండో వార్డు జ్యోతినగర్ లోని అర్హులందరికీ అంగన్వాడి స్కూల్స్ ద్వారా అందజేసే పౌష్టికా ఆహారం అందజేస్తామని జిల్లా వెల్ఫేర్ అధికారి తెలిపారు,వార్డు కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ దృష్టికి వార్డులోని కొంతమంది మహిళలు మన కాలనీలో అంగన్వాడి సెంటర్ లేనందున అంగన్వాడి సెంటర్లో లబ్ధి పొందే వారందరికీ కాలనీలోని అందరికీ లేదని కొంతమందికే సుభాష్ నగర్ మార్కెట్ అంగన్వాడి సెంటర్ ద్వారా అందుతుందని మే 27 మంగళవారం రోజున తెలియజేశారు, వెంటనే స్పందించిన కౌన్సిలర్ పుల్లూరు సుధాకర్ జిల్లా వెల్ఫేర్ అధికారి చిన్నయ్య దృష్టికి సమస్యను ఫోన్ ద్వారా తెలియజేశారు అంతేకాకుండా గత రెండు సంవత్సరాల క్రితమే జ్యోతి నగర్ లో అంగన్వాడి సెంటర్ ఏర్పాటు చేయాలని అప్పటి జిల్లా వెల్ఫేర్ అధికారికి తెలియజేయగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన వెళ్లిందని అప్పటి అధికారులు తెలియజేసిన విషయం కౌన్సిలర్ వెల్ఫేర్ అధికారి చిన్నయ్య తెలియజేశారు,వెంటనే స్పందించిన వెల్ఫేర్ అధికారి నేను మీ కాలనీ కి వచ్చి అక్కడి మహిళలతో మాట్లాడి అవసరం ఉందంటే తగు ఏర్పాట్లు చేస్తానని ఫోన్లో తెలియజేశారు, చెప్పిన విధంగానే జిల్లా వెల్ఫేర్ అధికారి బుధవారం రోజు జ్యోతి నగర్ కాలనీకి వచ్చి కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ ను వెంటబెట్టుకొని వార్డులోని కొంతమంది మహిళలను అంగన్వాడి సెంటర్ గురించి, పౌష్టిక ఆహారం అందించే విషయమై మాట్లాడి సమస్య ఉందని తెలుసుకున్నారు సుభాష్ నగర్ సెంటర్ అంగన్వాడీ టీచర్ ను పిలిపించి వివరాలు అడిగి తెలుసుకున్నారు పూర్తిస్థాయిలో జ్యోతి నగర్ లో అంగన్వాడి సెంటర్ సేవలు అందడం లేదని తెలుసు

# వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల పోస్టులను ప్రకటించాలి

జూన్ 27న రాష్ట్ర వ్యాపితంగా హెలెన్ కెల్లర్ జయంతి ఉత్సవాలు

ఆగష్టు నెలలో హైదరాబాద్లో %చీూ=ణ% 4వ రాష్ట్ర మహాసభలు

జూన్ 11న ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశం

ప్రజా గొంతుక /షాద్ నగర్







వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు ఆగష్టు నెలలో గ్రేటర్ హైదరాబాద్ మహా నగరంలో నిర్వహించాలని %చీూ=ణ% రాష్ట్ర కమిటీ సమావేశం నిర్ణయించడం జరిగిందని, జూన్ 11న హైదరాబాద్ లో రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంగం సన్నాహక సమావేశం ఉంటుందని %చీూ=ణ% తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం నిర్ణయించడం జరిగింది

ఈ రోజు చిక్కడపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో %చీూ=ణ% రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూ కవి, రచయిత, బాధిరుల ఆశాజ్యోతి హెలెన్ కెల్లర్ 144వ జయంతి ఉత్సవాలు రాష్ట్ర వ్యాపితంగా జరుపుతున్నామని అన్నరు. జూన్ 27న రాష్ట్ర స్థాయి వికలాంగుల సాంస్కృతిక ఉత్సవాలు హైదరాబాద్ లో నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను ప్రకటించి, ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.శరీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గిస్తూ స్టేట్ సభర్డినేట్ సర్వీస్ రూల్స్ సవరించాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు.నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యంతో ప్రత్యేక పథకాన్ని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు.వికలాంగులపై జరుగుతున్న వేధింపులు అరికట్టెందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవలని అన్నారు. తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలావెన్స్ ఇవ్వాలని నిర్ణయం చేసిన ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.పెండింగ్ లో ఉన్న వివాహ ప్రోత్సాహకం నిధులు వెంటనే విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులు ఏకపక్షంగా వ్యవహారిస్తున్నారని ఆరోపించారు. అధికారులు వారి వైఖరి మార్చుకోకుంటే తగిన మూల్యం చేల్లించుకుంటారని అన్నారు.సామూహిక ప్రాంతాలన్నీ అవరోధ రహితంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసి 4ఏండ్లు అవుతున్న ఎలాంటి పురోగతిలేదన్నారు.2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమలు పర్యవేక్షణ కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో కో ఆర్డినేషన్ కమిటీలను ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. మానసిక, అంటీజం, హేమోఫిలియా, సికిల్ సెల్ కండరాల క్షినత వంటి వైఖల్యాలు కలిగిన వికలాంగుల సంక్షేమ%శీ% కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ద్రుష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

ఆగష్టు నెలలో సంఘం రాష్ట్ర 4వ మహాసభలు గ్రేటర్ హైదరాబాద్ నగరంలో నిర్వహిస్తున్నామని, జూన్ 11న హైదరాబాద్ లో ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశం ఉంటుందని అన్నారు.

# షాద్ నగర్ లో ఘనంగా ఎన్టీఆర్ 101 వ జయంతి వేడుకలు

ఎన్టీఆర్ ఓ యుగ పురుషుడు

కమ్మ సేవా సమితి రాష్ట్ర కార్యదర్శి పాతూరి వెంకట్రావు

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ పరిధిలోని బి.వి.రావు నగర్ కమ్యూనిటీ హాల్ నందు 101 వ జయంతి వేడుకలను షాద్ నగర్ కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి పాతూరి వెంకట్రావు మాట్లాడుతూ.. తెలుగునేల పులకించి పోయే తెలుగు బిడ్డ, తెలుగు ప్రజలందరి చేత అన్నగారు అనిపిలిపించుకున్న మహానేత,

దక్షిణ భారతదేశంలో పుట్టిన ముద్దుబిడ్డ చరిత్ర మరువని యుగపురుషుడు మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారక రామారావు అని తెలుగు నేల ఉన్నంత వరకూ ఆయన చిరస్మరణీయుడనీ, తెలుగు వారి సామాజిక రాజకీయ జీవనంలో ఎన్టీఆర్‌ది ఓ కీలక ఘట్టం అనీ ఆ మహానాయకుడి శత జయంతి ఉత్సవాలను రెండు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరుపుకుంటున్నారనీ కొనియాడారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి ఆయన చేసిన గొప్ప సేవలను తెలుగు ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని కొనియాడారు. ఆయన ఆలోచనలు అజరామరం.. ఆయన నాయకత్వం అద్భుతాల నిలయం.. ఆయన దారి అనితరసాధ్యం.. అంటూ కీర్తించారు. భారతీయ సినిమాపైనే కాకుండా దేశ రాజకీయాల్లోనూ చెరగని ముద్రవేసి తనదైన చరిత్రను సువర్ణాక్షరాలతో లిఖించుకున్న మహనీయుడు ఎన్టీఆర్ అనీ, కృషి ఉంటే మనుషులు రుషులవుతారనే పదానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచి చరిత్రలో యుగ పురుషుడిగా నిలిచిపోయిన ఎన్టీఆర్ శత జయంతి అందరికీ పండగ లాంటిదని అన్నారు.



ఈ కార్యక్రమంలో కమ్మ సేవా సమితి నాయకులు పాతూరి సత్యనారాయణ, పినపాక ప్రభాకర్ , గుదే వసంత రావు, మలినేని శ్రీను, మక్కపాటి మల్లేశ్వర రావు, జొన్నల గడ్డ శ్రీనివాస రావు, నువ్వుల నాగేశ్వరరావు, నాగార్జున, మన్నవ రమణ, చికెన్ సెంటర్ శ్రీనివాస్ రావు, కూకట్ల సత్యనారాయణ, మోహన్ రావు, ఎర్రగుంట్ల శ్రీనివాసరావు, సురేష్, నాగేశ్వర రావు, ఆలూరు శ్రీనివాస రావు, కట్టా అప్పారావు, గుదే మస్తాన్ రావు, కంకల్ శ్రీను, కట్టా హరి, సంజీవ రావు, పాతూరి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం కౌంటింగ్ నిర్వహణకు అధికారులు సన్నద్ధం కావాలి...

## - ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్
## - కౌంటింగ్ హాల్ లో సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి :

పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నిబంధనల ప్రకారం ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం కావాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మంగళవారం కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగిరిలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణపై సంబంధిత కౌంటింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొన్నారు.

కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,జూన్ 4న ఉదయం 8 గంటలకు జేఎన్టీయు కళాశాల నందు పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని పెద్దపల్లి, మంథని, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉంటుందని అన్నారు.

కౌంటింగ్ నిర్వహించే సమయంలో అధికారులు, సిబ్బంది నిబంధనలను గుర్తుంచుకోవాలని, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని, కౌంటింగ్ హాల్లో అధికారులు, సిబ్బంది మౌనంగా ఉండాలని, ఎటువంటి సందర్భం ఎదురైనప్పటికీ ప్రశాంతంగా లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా నమోదయ్యేలా చూసుకోవాలని, గందరగోళానికి గురి కావద్దని అన్నారు.

కౌంటింగ్ కేంద్రంలోకి ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని, కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన తనిఖీ నిర్వహించేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రానికి ప్రతి ఒక్కరూ తప్పని సరిగా గుర్తింపు కార్డు తీసుకుని రావాలని, కౌంటింగ్ ఏజెంట్లతో ఎటువంటిసంభాషణలు పెట్టుకోవద్దని, ప్రశాంతంగా వ్యవహరించా లని అన్నారు.

స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్ కు ముందస్తుగా కంట్రోల్ యూనిట్ లను హమాలీలు తీసుకుని వస్తారని, ప్రతి 2 టేబుళ్ళకు ఒక హమాలీ ఉంటారని, వారికి డ్రెస్ కోడ్ ఉంటుందని, ప్రతి టేబుల్ వద్ద వారికి కేటాయించిన కంట్రోల్ యూనిట్లు మాత్రమే చెక్ చేసి కౌంటింగ్ చేయాలని అన్నారు.

ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ హాల్లో 14 కౌంటింగ్ టేబుల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా విధులు నిర్వహిస్తారని, ప్రతి



అసెంబ్లీ సెగ్మెంట్ కి 3 రిజర్వ్ బృందాలు, 3 పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు బృందాలు అందుబాటులో ఉంటాయని అన్నారు.

కంట్రోల్ యూనిట్ లెక్కింపు ప్రారంభానికి ముందు కంట్రోల్ యూనిట్ పూర్తిగా చెక్ చేసుకోవాలని, కంట్రోల్ యూనిట్ యొక్క పింక్ సీల్, గ్రీన్ ఫీల్డ్ చెక్ చేసి కౌంటింగ్ ఏజెంట్లకు చూపించాలని, కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్లు, ఫారం 17సి నందు నమోదైన ఓట్లు సరి చూసుకోవాలని, తేడా వస్తే వెంటనే సదరు కంట్రోల్ యూనిట్ ను సహాయ రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

కంట్రోల్ యూనిట్ లో క్లాక్ ఎర్రర్ వస్తే కొత్త బ్యాటరీ వేసి ఆన్ చేయాలని, అప్పటికి క్లాక్ ఎర్రర్ వస్తే సహాయ రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని, కంట్రోల్ యూనిట్ లో ఎటువంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని అన్నారు.

కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్లు, ఫారం 17సి నందు నమోదైన ఓట్లు ట్యాలీ చేసుకొని రిజల్ట్ బటన్ ప్రెస్ చేయాలని, కౌంటింగ్ ఏజెంట్లకు ఫలితాలు చూపించి వాటిని నిర్దేశించిన నమూనాలో నమోదు చేయాలని, 14 టేబుల్ వద్ద కౌంటింగ్ పూర్తయిన తర్వాత, ఆ రౌండ్ వివరాలు సహాయ రిటర్నింగ్ అధికారి వెల్లడించిన తర్వాత మాత్రమే తదుపరి రౌండ్ కౌంటింగ్ ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు.

కంట్రోల్ యూనిట్ల ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత వివి ప్యాట్ల లెక్కింపు ప్రారంభమవు తుందని , వివి ప్యాట్ల ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిబంధనల ప్రకారం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

అనంతరం సర్వీస్ ఓటర్ల లెక్కింపు కోసం ఏర్పాటు చేసిన పది మంది ఆపరేటర్లతో పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి

ఈ.టి.పి.బి.ఎస్ విధానం ద్వారా సర్వీస్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ పక్కాగా నిర్వహించా లని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య, మంథని రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్, కౌంటింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఫోన్లు ట్యాప్ చేసే పరికరాల ఖర్చు వారిదే..

# కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సంచలన వ్యాఖ్యలు

వారిని అసెంబ్లీ నుంచి బహిష్కరించాలె

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాష్ట్రంలో దుమారం రేపుతోంది. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వానికి ఇబ్బందిగా మారిన వ్యక్తుల ఫోన్లపై నిఘా పెట్టినట్లు ఈ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ డీసీపీ రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో వెల్లడించడంతో ఒక్కసారిగా ఈ కేసు సంచలనం సృష్టించింది.ప్రతిపక్ష పార్టీల నేతల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు ఆయన అంగీకరించారు. అంతా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సూచనలతోనే చేసినట్లు వెల్లడించారు. తాజాగా.. ఈ కేసులపై కాంగ్రెస్ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సంచలన వ్యాఖ్యలు చేశారు.మంగళవారం వారు గాంధీభవంలో మీడియాతో మాట్లాడుతూ విపక్ష నేతలవే కాకుండా సొంత ఎమ్మెల్యేల ఫోన్లను కూడా కేసీఆర్ ట్యాప్ చేయించారని ఆరోపించారు. ఒక్కొక్కటిగా బాగోతాలు బయటకు వస్తుండటంతో నీళ్లు మింగుతున్నారని విమర్శించారు. వేలాది మంది ఫోన్లను ట్యాప్ చేయించారని అన్నారు. ట్యాప్ చేయడానికి వాడే పరికరాలను విదేశాల నుంచి తెప్పించారని వెల్లడించారు. ఆ పరికరాల ఖర్చు మొత్తం బీఆర్ఎస్ ఎమ్మెల్సీలదే అన్నారు. అనంతరం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ఫోన్? ట్యాపింగ్?తో సంబంధమున్న వారిని అసెంబ్లీ నుంచి బహిష్కరించాలని అయన డిమాండ్? చేశారు. ఫోన్? ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టయిన ఎస్ఐబీ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు విచారణలో సంచలన విషయాలు బయటకు వచ్చాయన్నారు. కేటీఆర్, హరీశ్?రావు సూచనల మేరకు ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఆ అధికారి చెప్పారని అన్నారు. నాటి ప్రతిపక్ష నేత రేవంత్ రెడ్డి ఫోన్లు, ఆయన కుటుంబ సభ్యుల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేశారని ఆయన ఆరోపించారు. దీనిని బట్టే నిఘా వ్యవస్థ, పోలీస్ వ్యవస్థను బీఆర్ఎస్ నేతలు ఎలా వాడుకుని దుర్వినియోగం చేశారో తెలుస్తుందని మండిపడ్డారు. వ్యక్తిగత అవసరాల కోసం ప్రభుత్వ వ్యవస్థను ఉపయోగించారన్నారు. ప్రత్యేక పరికరాలు తెప్పించి మరీ ఫోన్ ట్యాపింగ్ చేశారని ఫైర్?అయ్యారు. స్పీకర్ వెంటనే ప్రత్యేక శాసనసభ సమావేశాలు నిర్వహించాలని కోరారు. వీటిపై చర్చించి, బాధ్యులైన వారిని అసెంబ్లీ నుంచి బహిష్కరించాలని ఆయన కోరారు. అలా చేస్తేనే ఇక ముందు ఇలాంటి తప్పుడు పనులు చేయడానికి ఎవరూ ముందుకు రారని ఆయన చెప్పారు.అచ్చంపేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ ఫోన్ ట్యాపింగ్ పై రాష్ట్ర డిజిపి రవి గుప్తా, హైదరాబాద్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కు



పాల్పడిన గువ్వల బాలరాజును కఠినంగా శిక్షించాలని అయన అన్నారు.ఫోన్ ట్రైపింగ్ వ్యవహారంలో గువ్వల బాలరాజు తన అధికారం, పదవి అండతో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సహకారంతో మూడోసారి గెలవాలని అక్కతో తన ఫోన్ ను టాపింగ్ చేశారని ఆయన మండిపడ్డారు. అచ్చంపేట నియోజకవర్గ%శీ% సాధారణ శాసనసభ ఎన్నికల సమయంలో తన ఫోనేనే కాకుండా పార్టీ ముఖ్య నాయకులు, అచ్చంపేట వ్యాపారస్తుల,బంధువులను లకు సంబంధించిన ఫోన్లను టాపింగ్ చేయించిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో గువ్వల బాలరాజుకు సహకరించిన బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో అచ్చంపేట పరిధిలో పనిచేసిన పోలీస్ అధికారులను శిక్షించాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట జడ్పిటిసి మంత్రియ నాయక్ పాల్గొన్నారు.

## మందుపాతర అమరుస్తున్న మావోయిస్టులు అరెస్ట్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల సరిహద్దు ఛత్తీస్ గఢ్ దంతెవాడ జిల్లా గిర్సపా అటవీ ప్రాంతంలో మంగళవారం పోలీసులను లక్ష్యంగా చేసుకుని మందుపాతర అమరుస్తున్న 15 మంది మావోయిస్టులను డీఆర్జీ, బస్తర్ ఫైటర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఏడుగురు మహిళలు, ఎనిమిది మంది పురుషులు ఉన్నారు. వీరివద్దనుండి ఒక మందు పాతర, ఎలక్ట్రిక్ వైర్, డిటోనేటర్, ఒక టిఫిన్ బాక్స్ మావోయిస్ట్ సామాగ్రి పోలీసులు స్వాధీనం చేసుకున్నరు.

## ప్రమాదాలకు కారణం రోడ్లపై రాజకీయాలు







ఐ.కె.పి సెంటర్ వరి ధాన్యం లారీ బోల్తా తప్పిన ప్రమాదం
మాజీ సర్పంచుల పొలాల బండరాలను రోడ్లపై కుప్పలు
- రోడ్డుపైనే హరితహారం చెట్లు ఇరుకుగా మారిన రోడ్డు
చూసి చూడనట్లు వదిలేస్తున్న అధికారులు

**కుల్కచర్ల, ప్రజా గొంతుక ఘంటసాల :**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల ఉమ్మడి చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఐ.కె.పి సెంటర్ కి సంబంధించిన వరి ధాన్యం లారీ లోడ్ కొత్తపల్లి నుండి మహబూబ్నగర్ కు తరలించగా రోడ్డు ఇరుకుగా ఉండి కుంగిపోవడంతో లారీ బోల్తా పడి ప్రమాదం జరిగింది. ఈ సందర్భంగా లారీ డ్రైవర్ అబ్బాస్ మాట్లాడుతూ కొత్తపల్లిలో బీటీ రోడ్డు పనులు ఉండటంతో కొత్తపల్లి నుండి కొత్తపల్లి తండా రోడ్ లో వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశంలో రోడ్డు చాలా ఇరుకుగా ఉండి రోడ్డుపై హరితహారం చెట్లు ఉండటంతో రోడ్డు కుంగిపోయి ఈ ప్రమాదం జరిగింది.అలాగే రైతులే ప్రమాదానికి కారణం రోడ్డుపై చెట్లు నాటడం అలాగే రైతుల పొలాల్లో ఉండే పెద్ద పెద్ద బండరాలని వేయడంతో ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని డ్రైవర్ ఆవేదన దయచేసి అధికారులు స్పందించి ఈ ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆవేదన వ్యక్తం చేశారు.

# మే 31 నాటికి కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి చేయాలి..

- రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్
- జూన్ 3న ట్రయిల్ కౌంటింగ్ నిర్వహణ

**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

మే 31 నాటికి పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్, ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మంగళవారం కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగిరిలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలను అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి సందర్శించి కౌంటింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,, పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

మే 31 నాటికి ఏర్పాట్లు పూర్తి చేసి కౌంటింగ్ కేంద్రాన్ని సన్నద్ధం చేయాలని, కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, జూన్ 3న ట్రయల్ కౌంటింగ్ నిర్వహించాలని అన్నారు.

రామగిరి జేఎన్టియూ మంథని కళాశాలలో పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఉన్న రామగుండం, పెద్దపల్లి ధర్మపురి, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ హాళ్ళను పరిశీలించిన కలెక్టర్ ప్రతి హాల్ లో 14 కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.

రామగిరి జేఎన్టీయూ కళాశాలలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ఉంటుందని, దీనికోసం ప్రత్యేకంగా పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ హాల్ ను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.

అనంతరం రామగిరి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ తనిఖీ చేసి, స్ట్రాంగ్ రూమ్ సీజ్ లను పరిశీలించారు.





ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి గంగయ్య, మంథని రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్, కౌంటింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో యువకుడు మృతి



**ఆర్థికసాయం అందచేసిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పసుల ప్రవీణ్**


ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట మే 28

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన దురిశెట్టి కుమారస్వామి ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి, వరంగల్ జడ్పిఛైర్పర్సన్ గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పసుల ప్రవీణ్, పెద్దిరెడ్డి ఆదిరెడ్డి మృతుడి కుటుంబానికి 2000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వీరితో పాటు పార్టీ నాయకులు బండ నారాయణ రెడ్డి, మాందాడి రాజు, అంకెశ్వరపు మొగిలి, వైద్యుల తిరుపతి రెడ్డి, బండ రజినికర్ రెడ్డి, కుసుమ రమేష్ భోగం సాంబరాజు, తుడుం రవీందర్, గజ్జి రమేష్, ఆకుల శివ,నరేష్, రజక సంఘం సభ్యులు పున్నం సాంబయ్య, రాజయ్య, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

# నిబంధనలకు నీళ్లు..అధిక లోడ్లతో టిప్పర్లు రోడ్లపైకీ.

ర్యాష్ డ్రైవింగ్..ఆపై అధిక వేగంతో ప్రయాణం.
బీభత్సం సృష్టిస్తున్న టిప్పర్లు..భయాందోళనకు గురవుతున్న ప్రయాణికులు.
తనిఖీలు చేపట్టని ఆర్టీఏ,ట్రాఫిక్ అధికారులు.
ఇష్టారాజ్యంగా డస్ట్,కంకర,మట్టి రవాణా చేస్తున్న టిప్పర్లు
నిద్రపోతున్న ఆర్టీఏ అధికారులు.
ఓవర్ లోడ్ల వెళ్తున్న వాహనాలపై ఆర్టీఏ అధికారుల తనిఖీలెక్కడ?
ఓవర్ లోడ్లపై చర్యలు తీసుకోవాలంటూ వాహనదారుల డిమాండ్.
షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

నియోజకవర్గ వ్యాప్తంగా నిర్మాణ రంగం వ్యాపారులు రోజురోజుకు మరింతగా రెచ్చిపోతున్నారు.తమ లాభం కోసం టిప్పర్లలో పరిమితికి మించి కంకర,డస్ట్ లను తరలిస్తుండడం భయాందోళన గురిచేస్తుంది..నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడ్లతో టిప్పర్లు రొడెక్కుతున్నాయి.వాహనాలల్లో కంకర తరలిస్తున్న క్రమంలో అవి జారిపడి ఇతర వాహనాల అద్దాలు ధ్వంసం అవ్వుతున్నాయి.ద్విచక్ర వాహనాల ప్రయనికులు జారీ కింద పడిన సంఘటనలు కూడా ఉన్నాయి.తాజాగా అలాంటి సంఘటనే వెలుగు చూసింది.కొందుర్గు క్రషర్ నుండి షాద్ నగర్ వైపు కంకర లోడ్డుతో వెళ్తున్న టిప్పర్ షాద్ నగర్ నుండి లచ్చంపేట వెళ్తున్న వాహణం అయ్యవారిపల్లి సమీపంలో లారిలోంచి రాళ్లు బొలెరో వాహనంపై పడటంతో అద్దం పగిలి అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు గాజుపెంకులు గుచ్చుకుని గాయాల పాలయ్యారు.అదృష్టవశాత్తు ఆ యువకులు పెద్ద ప్రమాదం నుండి బయటపడ్డారనే చెప్పవచ్చు.తరుచు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్న సంబంధిత




అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్టుగా వ్యవహరిస్తున్నారు.అధిక లోడ్లతో వెళ్తున్న వాహనాలను తనిఖీ చెయ్యకుండా ఎందుకు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అంటూ వాహణదారులు ప్రయాణికులు అధికారులుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ట్రాఫిక్,సిగ్నల్స్,కుఅడ్డంగా ఎస్ఆర్,విద్యానికేతన్ పబ్లిసిటీ బోర్డ్స్.




సిగ్నల్స్,కనపడకపోవడంతోఇబ్బందిపడుతున్న వాహనదారులు.

**ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.**

జోగులాంబగద్వాలజిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌక్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ ఆర్ విద్యానికేతన్ పబ్లిసిటీ బోర్డ్స్ ట్రాఫిక్ సిగ్నల్స్ కు అడ్డంగాఏర్పాటుచేయడం జరిగింది. కృష్ణవేణి చౌక్ లో ప్రధానంగా నాలుగు వైపుల నుంచి నాలుగు దారులకు వెళ్లే వాహన దారులకు రెండు వైపుల నుంచి ట్రాఫిక్ సిగ్నల్స్ కు ఎస్ ఆర్ విద్యానికేతన్ పబ్లిసిటీ బోర్డులుఅడ్డంగాఉండడంతో ప్రయాణికులకు సిగ్నల్స్,కనపడకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు ఇట్టి విషయంపై చర్యలు చేపట్టి సిగ్నల్స్ కు అడ్డం లేకుండాబోర్డులుఏర్పాటుచేయాలనివాహనదారులు సోషల్ మీడియా ద్వారా కోరుతున్నారు.రోడ్డుకు అడ్డంగా (క్రాస్ గా )మారినట్రాఫిక్,సిగ్నల్,దీన్నికూడాసరిచేయాలని వాహనదారులు కోరుతున్నారు.

## రేణుకాఎల్లమ్మ దేవాలయం వద్ద అన్నసంతార్పణ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం డి.నాగవరం గ్రామములో రేణుకాఎల్లమ్మ దేవాలయం వద్ద అమ్మవారి వడిబియ్యం వండడం జరిగిందని,వడిబియ్యం వండిన సందర్భంగా గ్రామ భక్తులకు దేవాలయం కమిటి వారు మరియు పెద్దల సమక్షములో అన్నసంతార్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని దేవాలయ కమిటి వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు ఆదిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అద్యక్షులు పెద్దబొమ్మకిష్టయ్య, ప్రదాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, ఏసూరి నరసింహా,కుంటి



# నకిలీ విత్తనాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ బృందం ఏర్పాటు...

**- జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

జిల్లాలో నకిలీ విత్తనాలు నియంత్రణకు జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ బృందం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నకిలీ విత్తనాల నియంత్రణ కోసం సహాయ వ్యవసాయ సంచాలకులు పెద్దపల్లి విత్తన ధ్రువీకరణ అధికారి మంథని పోలీసు అధికారులతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని, వీరు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని, రైతులు ఎవరైనా బిజి-3, హెచ్.టి ప్రతి విత్తనాలు రాత్రి వేళల్లో గ్రామాల్లో తిరిగి అమ్మే విత్తనాలు గురించి సమాచారం తెలిస్తే టాస్క్ ఫోర్స్ అధికారులు పెద్దపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు యం శ్రీనాథ్ 7288894148, కరీంనగర్ విత్తన ధ్రువీకరణ అధికారి యం కిషోర్ కుమార్ 7288879669, మంథని అసిస్టెంట్ సబ్ ఇన్ స్పెక్టర్ పి. మల్లయ్య 9440461918 ఫోన్ నెంబర్ లకు సమాచారం అందించాలని, అధికారులకు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడును, నకిలీ విత్తనాలు అరికట్టడంలో ఎవరైనా తమకు తెలిసిన సమాచారం ఉంటే అందించి రైతు సంక్షేమానికి తోడ్పడగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జూన్ 4న కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి..

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

**- కౌంటింగ్ కేంద్రం వద్ద సకల ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేయాలి**

ప్రజా గొంతుక పెద్దపల్లి :







జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.

మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ,, జూన్ 4న నిర్వహించు పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ కు సకల ఏర్పాట్లు పూర్తిచేయాలని, కౌంటింగ్ సజావుగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఉండేలా చూసుకోవాలని, గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాలకు అనుమతించాలని అన్నారు.

ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా కౌంటింగ్ హాల్ లో నిర్దేశిత రౌండ్ల వారీగా కౌంటింగ్ కట్టు దిట్టంగా పూర్తి చేయాలని, ప్రతి రౌండ్ ముగిసిన తర్వాత సంబంధిత టేబుల్ ల కౌంటింగ్ వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.

జూన్ 4న ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కౌంటింగ్ ప్రారంభమవుతుందని, అనంతరం ఈవిఎం యంత్రాల ఓటింగ్ లెక్కింపు ప్రారంభించాలని అన్నారు. ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ సకాలంలో కౌంటింగ్ ప్రక్రియ ముగిసేలా అధికారులు సమన్వయం

తో పనిచేయాలని సూచించారు.

ప్రశాంత వాతావరణంలో సజావుగా కౌంటింగ్ నిర్వహించే విధంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని, కౌంటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లకు సరిపడ త్రాగునీరు, భోజనం వసతి కల్పించాలని అన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అదేవిధంగా కౌంటింగ్ కేంద్రం వద్ద స్పీడ్ తో కూడిన ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు.

కౌంటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు కౌంటింగ్ హాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్ తీసుకొని వెళ్లడానికి వీలులేదని అన్నారు. ప్రతి కౌంటింగ్ కేంద్రం వద్ద ఫలితాలు ప్రకటించేందుకు ప్రత్యేకంగా మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని, ప్రతి రౌండ్ ఫలితాలను ప్రకటించేందుకు ఒక జిల్లా సీనియర్ అధికారిని మీడియా సెంటర్ లో ఇంచార్జి గా నియమించాలని అన్నారు.

కౌంటింగ్ కేంద్రాల్లో సదుపాయాలను పరిశీలించి కౌంటింగ్ నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నట్లు ధృవీకరణ పత్రం సమర్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారులకు, రిటర్నింగ్ అధికారులకు సూచించారు.

ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ఫలితాల ప్రకటన అనంతరం ఈవీఎం యంత్రాలను గోడౌన్ కు తరలించేందుకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేసుకోవాలని అన్నారు.

వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, కౌంటింగ్ సక్రమంగా నిర్వహించేందుకు పక్కా ఏర్పాట్లు చేయాలని అన్నారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత సంబంధిత అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన పోలైన ఈవీఎం యంత్రాలను గోడౌన్ కు పటిష్ట భద్రత మధ్య తరలించాలని అన్నారు. ఈ సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారులు బి.గంగయ్య, హనుమా నాయక్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ కార్మికులకు 11వ వేతన ఒప్పందం ప్రకారంనూతన పెన్షన్ చెల్లించాలి

**వేజ్ బోర్డ్ రివైజ్డ్ పెన్షన్,గ్రాట్యుటీ ఎప్పుడిస్తరు?సీఐటీయూ**

ప్రజాగొంతుక న్యూస్/మే28/మంచిర్యాల జిల్లా:-మందమర్రి మండలం.



క్యాతనపల్లి మున్సిపాలిటీలో సూపర్ బజార్ చౌరస్తాలోని రిటైర్డ్ కార్మికులు సారయ్య, సత్యనారాయణ, కొప్పుల.రఘు, మహేందర్, కిష్టయ్య, రాములను కలుసుకున్న సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు సాంబారు వెంకటస్వామి, వడ్లకొండ.ఐలయ్య లు మాట్లాడుతూ 01.07.2021 నుండి 31.04.2023 వరకు వివిధ కారణాల రీత్యా ఇన్ వాలిడేషన్ మరియు సర్వీసు పూర్తి చేసి దిగిపోయిన కార్మికులకు ఇప్పటివరకు 11వ వేతన ఒప్పందం ప్రకారం నూతన పెన్షన్ చెల్లించాల్సి ఉండగా చెల్లించడం లేదని, గతంలో రిటైర్డ్ కార్మికుల సమస్యల పట్ల సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఇచ్చిన లేఖకు స్పందించి రిటైర్డ్ కార్మికుల వివరాలను అడిగిన యాజమాన్యం మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు వారికి కొత్త పెన్షన్ ఇవ్వకుండా ఆలస్యం చేయడం, మరియు పెన్షన్ ఆర్డర్లు కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించడం సరికాదని మరియు 20 లక్షల కన్నా గ్రాటేడ్ తక్కువ వచ్చిన వారికి కూడా కొత్త బేసిక్ ప్రకారం లెక్క చేసి మిగిలిన గ్రాట్యుటీ డబ్బులను వెంటనే చెల్లించాలని, యాజమాన్యం సీఎంపిఎఫ్ అధికారులతో సమన్వయం చేసుకొని నూతన రివైజ్డ్ పెన్షన్ ఆర్డర్లు ఇచ్చి కొత్త పెన్షన్ మరియు పెన్షన్ ఏరియర్స్ వెంటనే చెల్లించేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎంపిఎఫ్, గ్రాట్యుటీ మెడికల్ కార్డు మరియు పెన్షన్ ఆర్డర్ కాపీలను రిటైర్మెంట్ రోజునే గనుల పైన ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# సింగరేణి భూ సేకరణ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి...







**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

సింగరేణి క్రింద చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పెండింగ్ భూ సేకరణ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,,రామగిరి మండలంలోని సుందిళ్ల ముస్త్యాలల గ్రామాలలో సింగరేణి పరిధి క్రింద గతంలో చేపట్టిన భూసేకరణ ప్రక్రియ ఎంజాయ్మెంట్ సర్వే చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్షా సమావేశంలో సింగరేణి ఆర్.జే.ఎం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మచ్చలేని నాయకుడు ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ



**- ప్రజాధరణ చూసి జీర్ణించుకో లేకనే ఫోన్ ట్యాపింగ్**

**- ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ ఫోన్ ట్యాపింగ్ లో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజ్ పాత్ర**

**- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజ్ ను విచారించి కేసు నమోదు చేయాలి**

**- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎ. కాశన్న యాదవ్ డిమాండ్**

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఫోన్ ట్యాపింగ్ చేయడం పిరికి చర్య అని ఈ ఫోన్ ట్యాపింగ్ లో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజ్ పాత్ర ఉందని గువ్వల బాల్ రాజ్ ను విచారించి కేసు నమోదు చేయాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎ. కాశన్న యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి విలేకుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులుగా రెండు పర్యాయాలు ఉంటూ కేసీఆర్ ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు చేస్తూ ప్రజాదరణ పొందుతూ ఉంటే ఏదో విధంగా బద్నాం చేయాలని కుట్ర పూరితంగా ఫోన్ ట్యాపింగ్ చేశారని వారు అన్నారు.అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజ్ అవినీతి అక్రమాల పై నిరంతరం పోరాడుతుంటే ఏం చేయలేక దొంగ దెబ్బ తీయాలని కెసిఆర్ తో చెప్పి ఫోన్ ట్యాపింగ్ చేయించారని గువ్వలా బాల్ రాజ్ ఎన్ని జిమ్మిక్కులు చేసిన ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని వారు అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మచ్చలేని నాయకుడుగా రాష్ట్రంలోనే ప్రజాదరణ పొందిన లీడర్ గా ఎదగారని వారు అన్నారు.రెండు సార్లు జిల్లా అధ్యక్షులుగా ఉంటూ ప్రధాన ప్రతిపక్ష నేతగా పాలక పక్షం పై పోరాటం చేయడం వల్లనే నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న నాలుగు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు స్థానాలు గెలువడం జరిగిందని వారు అన్నారు. డాక్టర్ చెక్కుడు వంశీకృష్ణ 50వేల భారీ మెజార్టీ తో గెలిచి ప్రజల గుండెలో స్థానం దక్కించుకున్న గొప్పా వ్యక్తి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అని గుర్తు చేశారు.తక్షణమే మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజ్ పై ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్ల ప్రధాన కార్యదర్శి దాశరథి పవన్,జబ్బు వెంకట్ యాదవ్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతల రాజ్ గోపాల్, నరసింహారెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకుడు అభి, పై.శీను తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.వ్యక్తి మృతి





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని శివలింగాపురం గ్రామానికి చెందిన పోడెం. కన్నయ్య, నలభై సంవత్సరాలు వయసు కలిగిన వ్యక్తి వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనం పై చర్ల కి వెళ్లి వస్తున్న క్రమంలో తేగడ సమీపంలోని దండుపేట కాలనీ గ్రామ సమీపంలో భద్రాచలం డిపో కు చెందిన %ఘ్రా29%2378 బస్సు డీకొనడం తో ద్విచక్ర వాహనం పై ఉన్న కన్నయ్య తల కి బలమైన గాయం తగలడం తో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వేసవికాలంలో ఉచిత త్రాగునీరు - మజ్జిగ పంపిణీ



షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:

గత 3 నెలలుగా శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో స్వచ్ఒంగ పరిగి రోడ్లలోని పోచమ్మ గుడి పక్కన 3 నెలల నుండి మంచినీరు 2నెలలు నుండి దాతల సహకారంతో మజ్జిగ సర్వరా చేస్తు పాదాచార్యులు అందరికీ దాహాన్ని తీర్చడం, ఆలోచన యువతలో స్వచ్ఛందంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయుటలో ముందు ఉండాలని .నీటితోపాటు మజ్జిగ వల్ల వేసవి తాపానికి ఊరట కలగడంతో పాటు ఆరోగ్యానికి కూడా మంచిదని ఉచితంగా సరిపడా చేయడం అభినందనీయం, ఇకముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో స్వచ్ఛందంగా నిలవాలని కోరుతున్నాను. స్వచ్ఛంద దాతలు ఇలాంటి మంచి కార్యానికి ఎప్పుడు సహకరిస్తారని ప్రజలకు,సేవ చేసిన వారికి భగవంతుడు వారిని ఎల్లప్పుడూ ఆపదలో ఆదుకుంటాడని నమ్మకం ఉండాలని ప్రతి కాలనీలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా అందరూ అలవర్చుకోవాలని ఆశిస్తున్నాను, చెంది మహేందర్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు

# వేసవిచైతన్యవర్గకరపత్రం విడుదల చేసిన... విశ్వహిందూ పరిషత్ సభ్యులు.



ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ శ్రీసీతారాములవారిఆలయంలో మంగళవారం సాయంత్రంవిశ్వహిందూ పరిషత్, అలంపూర్ ప్రకండప్రముఖ్,నరసింహులు ఆధ్వర్యంలో జూన్ 08,09.2024 న బీచుపల్లి పుణ్యక్షేత్రంలో నిర్వహించే,గ్రామీణవేసవిచైతన్యవర్గశిక్షణాతరగతులకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు.ఈకార్యక్రమంలోవడ్డేపల్లి మండలపరిషత్,విశ్వహిందూ పరిషత్ గౌరవ అధ్యక్షులు మాణిక్యం వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి గాయత్రి శ్రీనివాసులు మరియు విహెచ్పి సభ్యులు రామచంద్రుడు, మహేష్ తదితరులుపాల్గొన్నారు.


# ఎస్సీ ఎస్టీ కేసుల్లో విచారణ

ప్రజా గొంతుక ప్రతినిధి రాయికల్

జగిత్యాల జిల్లా రాయికల్ మండల పరిధిలో
ఈ నెల 20 న కాయితి గంగాధర్ అను వ్యక్తి రాయికల్ శివారు లోని భూమిని కౌలు కి తీసుకొని దారిలో మట్టి పోస్తుండగా, అడ్డువచ్చి కులం పేరుతో వసంత్ రెడ్డి మరియు అతని కుటుంబ సభ్యులు కులం పేరుతో తిట్టగా కేసు నమోదు అయినది.
అదేవిధంగా
2023 సంవత్సరం లో రామాజిపేట గ్రామానికి చెందిన పాలెపు బాల రాజు అను వ్యక్తి ఊరి సమస్యల మీద మాట్లాడుతుండగా బెజ్జంకి మోహన్, బేతి మోహన్ రెడ్డి రాము మరియు విజయ్ అను వ్యక్తులు కులం పేరుతో దోషించి బెదిరించినారని కోర్టు ద్వారా దరఖాస్తు పంపగా కేసు నమోదు అయినది.పైన రెండు కేసులలో జగిత్యాల డీఎస్పీ గారు విచారణ చేసారు..

## ఐ.కె.పి సెంటర్ వరి ధాన్యం లారీ బోల్తా, తప్పిన ప్రమాదం







మాజీ సర్పంచుల పొలాల బండరాలను రోడ్లపై కుప్పలు
- రోడ్డుపైనే హరితహారం చెట్లు ఇరుకుగా మారిన రోడ్డు
చూసి చూడనట్లు వదిలేస్తున్న అధికారులు

ప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఐ.కె.పి సెంటర్ కి సంబంధించిన వరి ధాన్యం లారీ లోడ్ కొత్తపల్లి నుండి మహబూబ్ నగర్ కు తరలించగా రోడ్డు ఇరుకుగా ఉండి కుంగిపోవడంతో లారీ బోల్తా పడి ప్రమాదం జరిగింది.ఈ సందర్భంగా లారీ డ్రైవర్ అబ్బాస్ మాట్లాడుతూ కొత్తపల్లిలో బీటీ రోడ్డు పనులు ఉండటంతో కొత్తపల్లి నుండి కొత్తపల్లి తండా రోడ్ లో వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది.రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశంలో రోడ్డు చాలా ఇరుకుగా ఉండి రోడ్డుపై హరితహారం చెట్లు ఉండటంతో రోడ్డు కుంగిపోయి ఈ ప్రమాదం జరిగింది.అలాగే రైతులే ప్రమాదానికి కారణం రోడ్డుపై చెట్లు నాటడం అలాగే రైతుల పొలాల్లో ఉండే పెద్ద పెద్ద బండరాలని వేయడంతో ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని డ్రైవర్ ఆవేదన,దయచేసి అధికారులు స్పందించి ఈ ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## పాదయాత్ర చేస్తున్న ఆంజనేయ స్వాములకు పండ్ల పంపిణీ .



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టు ఆంజనేయ స్వామి పుణ్యక్షేత్రానికి పాదయాత్ర చేస్తున్న స్వాములు మంగళవారం రోజున

అడవి శ్రీరాంపూర్ నుండి కొండగట్టు కి వెళ్తున్న సందర్భంగా సుల్తానాబాద్ కు వచ్చిన స్వాములకు స్వాగతం పలికి ఎండ వేడిమి దృష్టిలో ఉంచుకొని వారికి పండ్లు, మజ్జిగ,డ్రై ఫ్రూట్స్,వాటర్ బాటిల్స్ వారికి పలువురి దాతల సహకారంతో పంపిణీ చేశారు. రేపటి నుంచి మూడు రోజుల పాటు సుల్తానాబాద్ శివారులో యశోద నరహరి ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న పల్ల మహేందర్ నివాసంలో ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరంలో ప్రతి ఒక్క హనుమాన్ మాల ధారణ స్వాములు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరని మనవి ఈ కార్యక్రమంలో తుమ్మ రాజ్ కుమార్, మహమ్మద్ రఫీక్, జూపాక కుమార స్వామి, మల్లేశం, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు

## విత్తనాల దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు...



ప్రజా గొంతుక పెద్దపల్లి :

**పెద్దపల్లి పట్టణంలో గల ఫర్టిలైజర్ షాపులను మండల వ్యవసాయ అధికారి అలివేణి. సీఐ కృష్ణ. ఎస్సై మల్లేష్. ఆధ్వర్యంలో పలు విత్తనాల దుకాణాలను తనిఖీ చేయడం జరిగినది ఇందులో భాగంగా విత్తన నిల్వలను స్టాక్ రిజిస్టర్ లను స్టాక్ బోర్డులను రసీదు బుక్కులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగినది అధికృత డీలర్లు అందరికీ సీడ్ కంట్రోల్ ఆర్డర్ 1983 ప్రకారం నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉంటుందని మరియు రైతులు విత్తనాలను కొనుగోలు చేసిన వెంటనే రసీదులోను ఇవ్వాల్సి ఉంటుందని రైతులు కూడా రసీదులను బాధ్యతగా తీసుకోవాల్సి ఉంటుందని తెలియజేయడం జరిగినది ఇందులో భాగంగా వివిధ గోదాములను కూడా క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగినది. ఒకవేళ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా కార్యకలాపాలు చేసినట్టయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలపడం అయినది. ఈ కార్యక్రమంలో వివిధ పోలీస్ శాఖ అధికారులు మరియు మండల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.**

# జూన్ 4న కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి:: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

కౌంటింగ్ కేంద్రం వద్ద సకల ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేయాలి.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు మే 28 : జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.

మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి, ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారు లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐ టి డి ఏ పి. ఓ. చిత్ర మిశ్రా తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, జూన్ 4న నిర్వహించు పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ కు సకల ఏర్పాట్లు పూర్తిచేయాలని, కౌంటింగ్ సజావుగా నిర్వ హించేందుకు, కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు.

కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఉండేలా చూసుకో వాలని, గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాలకు అనుమతించాలని అన్నారు.

ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా కౌంటింగ్ హాల్ లో నిర్దేశిత రౌండ్ల వారీగా కౌంటింగ్ కట్టు దిట్టంగా పూర్తి చేయాలని, ప్రతి రౌండ్ ముగిసిన తర్వాత సంబంధిత టేబుల్ ల కౌంటింగ్ వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.

జూన్ 4న ఉదయం 8 గంటల కు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కౌంటింగ్ ప్రారంభమవుతుందని, అనంతరం ఈవిఎం యంత్రాల ఓటింగ్ లెక్కింపు ప్రారంభించాలని అన్నారు. ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ సకాలంలో కౌంటింగ్ ప్రక్రియ ముగిసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రశాంత వాతావరణంలో సజావుగా కౌంటింగ్ నిర్వహించే విధంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయా లని, కౌంటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లకు సరిపడ త్రాగునీరు, భోజనం వసతి కల్పించాలని అన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అదేవిధంగా కౌంటింగ్ కేంద్రం వద్ద స్పీడ్ తో కూడిన ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. కౌంటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు కౌంటింగ్ హాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్ తీసుకొని వెళ్లడానికి వీలులేదని అన్నారు.

ప్రతి కౌంటింగ్ కేంద్రం వద్ద ఫలితాలు ప్రకటించేందుకు ప్రత్యేకంగా మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని, ప్రతి రౌండ్ ఫలితాలను ప్రకటించేందుకు ఒక జిల్లా సీనియర్ అధికారిని మీడియా సెంటర్ లో ఇంచార్జి గా నియమించాలని అన్నారు.

కౌంటింగ్ కేంద్రాల్లో సదుపా యాలను పరిశీలించి కౌంటింగ్ నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నట్లు, ధృవీకరణ పత్రం సమర్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, జిల్లా ఎన్నికల అధికారులకు, రిటర్నింగ్ అధికారులకు సూచించారు.

ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ఫలితాల ప్రకటన అనంతరం ఈవీఎం యంత్రాలను గోడౌన్ కు తరలించేందుకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేసుకోవాలని అన్నారు.

వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, కౌంటింగ్ సక్రమంగా నిర్వ హించేందుకు పక్కా ఏర్పాట్లు చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కుమార్, అనీష్ ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

### వానకాల సాగుకు విత్తన కొనుగోలు సమయంలో

## రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేసినవ్యవసాయవిస్తరణఅధికారి మౌనిక

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

వ్యవసాయవిస్తరణాధికారి మౌనిక ఆధ్వర్యంలో తిమ్మాపురంక్లస్టర్,పరిధిలో ఉన్న తిమ్మాపురం, బొచ్చు వీరాపురం,రాజశ్రీ గార్లపాడు గ్రామాలలో సందర్శించిరైతులువానకాలంసాగుకుసిద్ధమవుతున్న వేళ ముందస్తుగా రైతుకుఅవసరమైనమొదటి ప్రాధాన్యత విత్తనం కాబట్టి, సిద్ధమవుతున్న రైతుల తొందరపాటు వల్లచాలానష్టపోతున్నారు. అలా నష్టపోకుండా రైతులువిత్తనంకొనుగోలుచేసేటప్పుడుముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలగురించివ్యవసాయ విస్తరణ అధికారి మౌనికరైతులకుతెలియజేశారు.

మొదటగా(1)లూజుగా ఉన్నసంచుల్లోఉన్నవిత్తనాలుకొనుగోలుచేయరాదు.(2)రైతులుకొనుగోలు చేసిన దుకాణం నుంచి తప్పనిసరిగా రసీదు తీసుకొనవలెను (3) మనం కొనుగోలు చేసిన విత్తన ప్యాకెట్టుమరియు రసీదును పంట కాలం పూర్తయ్యేవరకుభద్రపరచుకొనవలెను(4)వ్యవసాయశాఖద్వారాగుర్తింపు పొందిన అధికృత డీలర్,ద్వారానేవిత్తనాలుకొనుగోలుచేయవలెను. ఈ వానాకాలం సాగుకు సిద్ధమవుతున్న



ప్రతిరైతులుఈముందస్తు జాగ్రత్తలుతీసుకొనవలెను అని వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక రైతులకుతెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలరైతులు,తదితరులు పాల్గొన్నారు..

## నవాజ్ గోరి మనవడి హకీఖా వేడుకల్లో పాల్గొన్న "ఎమ్మెల్యే శంకర్"

హాజరైన ప్రముఖులు, నాయకులు, జర్నలిస్టులు

షాద్ నగర్/ ప్రజా గొంతుక ప్రతినిధి

పీర్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవాజ్ గోరి కుమారుడు మహమ్మద్ జూబెర్ గోరి కుమారుడు హకీఖా సోమవారం రాత్రి షాద్ నగర్ పట్టణంలోని ఈడెన్ ప్లాజాలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. నవాజ్ గోరీ మనవడిని దీవించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అలీఖాన్ బాబర్, సీనియర్ జర్నలిస్టులు లట్టుపల్లి మోహన్ రెడ్డి, జర్నలిస్ట్ కేపీ, లక్కాకుల రమేష్ కుమార్,

చెంది తిరుపతి రెడ్డి, సయ్యద్ సాదిక్, ఖాలిక్, మహ్మద్ ఖాదర్ గోరి, హైదర్ గోరి, బాలరాజు గౌడ్, ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ సర్వర్ పాషా, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, జమృద్ ఖాన్, కట్టా వెంకటేష్, అంజద్ గోరి, ఖాలిద్, టీఎన్జీవో అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, కొత్తపేట ఉస్మాన్, తదితరులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు.



# 3 రోజులు ఘనంగా తెలంగాణ దశాబ్ది వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించాలని పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. జూన్ 1 నుంచి 3వ తేదీ వరకు మూడురోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ఈ వేడుకలను నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఉద్యమ నేతగా కేసీఆర్ తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా సాధించిన రాష్ట్రాన్ని పదేండ్లు తన నాయకత్వంలో అభివృద్ధి చేశారని, ఈ సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది.

ఇందులోభాగంగా మూడురోజుల కార్యక్రమాలను పార్టీ ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న తెలంగాణభవన్‌లో నిర్వహించే ముఖ్య కార్యక్రమానికి కేసీఆర్ హాజరుకానున్నారు. ఈ వేడుకల్లో తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరులను స్మరించుకోనున్నారు. వారి త్యాగాలను గుర్తు చేసుకోనున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, స్వరాష్ట్రంలో తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజల సహకారంతో దశాబ్దకాలంపాటు ప్రగతిని సాధించి దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలిపిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని కేసీఆర్ పునరుద్ఘాటించారు. ఈ చారిత్రక సందర్భంలో దశాబ్ది ముగింపు వేడులను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా కార్యకర్తలు, పార్టీ అందించే సూచనలను అనుసరించి ముగింపు వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాలు

జూన్ 1 (శనివారం): గన్‌పార్ అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్‌బండ్‌పై ఉన్న అమరజ్యోతి వరకు రాత్రి 7 గంటలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగాలు చేసిన అమరులకు పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పిస్తారు.

జూన్ 2 (ఆదివారం): తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించి దశాబ్ది కాలం గడుస్తున్న నేపథ్యంలో జూన్ 2న దశాబ్ది ముగింపు వేడుకల సభను హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన నిర్వహిస్తారు. అదేరోజు హైదరాబాద్‌లో పలు దవాఖానాలు, అనాథ శరణాలయాల్లో పార్టీ ఆధ్వర్యంలో పండ్లు, మిఠాయిలు పంపిణీ చేస్తారు.

జూన్ 3 (సోమవారం): రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా




పార్టీ జెండాను, జాతీయ జెండాను ఎగరవేస్తారు. ఆయా జిల్లాల్లోని దవాఖానలు, అనాథ శరణాలయాల్లో స్వీట్లు, పండ్లు పంపిణీ చేస్తారు.

## జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యం

ప్రజా గొంతుక న్యూస్ మే 28,
జవహర్ నగర్ ప్రతినిధి



మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి కనిపించకపోవడంతో కేసు నమోదు జరిగింది. వివరాల ప్రకారం ఫిర్యాదుదారు ప్రవీణ్ ఆంథోనీ తన తండ్రి సుసాన్ స్టానిస్లాస్ తండ్రి పేరు రాజ్ సుసాన్, 22.05.2024న 10:00 గంటలకు తమ ఇంటి నుండి బయలుదేరినట్లు తెలిపారు. కొన్ని గంటలు గడిచినా తిరిగి రాలేదు. అతని తండ్రికి మూర్ఛ, చిన్న మెదడు స్ట్రోక్‌తో సహా ఆరోగ్య సమస్యల చరిత్ర ఉందని, పని చేయాలనే కోరిక ఉన్నప్పటికీ, అతన్ని అలా చేయడానికి అనుమతించలేదు, ఇది అతన్ని ఇల్లు వదిలి వెళ్ళడానికి ప్రేరేపించింది తెలిపాడు. ఈ మేరకు జవహర్లాల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయగా పోలీసులు 579/2024. క్ర.నెం.లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ దొంగతనం





ప్రజా గొంతుక న్యూస్ మే 28, జవహర్ నగర్ ప్రతినిధి

మేడ్చల్ జిల్లా దమ్మైగూడ సాయి సిద్ధార్థనగర్ లో భారీ ఎత్తున దొంగతనం జరిగింది, జోహార్ నగర్ పోలీసుల వివరాల ప్రకారం.. మంగిలిపల్లి రవీందర్ తండ్రీ సాయిలు, వయస్సు 42 సంవత్సరాలు, కులం గంగపుత్ర, వృత్తి జిహెచ్ఎంసి కాంట్రాక్ట్ ఉద్యోగి, అతను దమ్మాయిగూడ సాయి సిద్ధార్థనగర్ నివాసి అతని నుండి ఒక ఫిర్యాదు అందిందని తెలిపారు. ఫిర్యాదుదారుడు మంగిలిపల్లి రవీందర్ మాట్లాడుతూ, "27.05.2024, 15:00 గంటలకు, అతను తన కుటుంబ సభ్యులతో కలిసి సిద్దిపేటలో ఒక కార్యక్రమానికి హాజరై మరుసటి రోజు అంటే 28.05.2024 ఉదయం 07:00 గంటలకు ఇంటికి తిరిగి వచ్చాడు. గేట్‌ను తెరిచి ఇంట్లోకి ప్రవేశించిన తర్వాత అల్మిరా పదునైన వస్తువుతో కత్తిరించబడిందని అతను కనుగొన్నాడు, గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి తాళం పగులగొట్టి లాకెట్‌తో కూడిన బంగారు గొలుసు, బంగారు నెక్లెస్, బంగారు కంకణాలు, వజ్రాల హారం, మొత్తం 10 తులాల బరువు, కొంత వెండి వస్తువులు, కొద్దిపాటి నగదును అపహరించినట్లు గ్రహించి జవహర్ నగర్ పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

## గడువులోగా పనులు పూర్తిచేయాలి



-అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనుల పర్యవేక్షణ
- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్

ప్రతినిధి/జనగామ:

జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని గబ్బేట,ఖిలాషాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల ఎంపీపీఎస్ లు,కేజీబీవీ పాఠశాల, ఘనపూర్ (స్టేషన్) మండలంలోని నమిలిగొండ గ్రామ పంచాయతీ పరిధిలోని కేజీబీవీ పాఠశాలలను సందర్శించి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ.. పాఠశాలల పెయింటింగ్,హ్యాండ్ వాష్ ప్లాట్ ఫాం పనులను పరిశీలించి సంబంధిత సిబ్బందికి తగిన సూచనలు చేశారు. విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, తదితర మౌలిక వసతుల పనుల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల పునఃప్రారంభం నాటికి పనులన్నింటినీ త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, పాఠశాలల్లో కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ తనిఖీలో ఆయన వెంట డీఈఓ రాము,సంబంధిత అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నీటిపారుదల శాఖ అధికారులతో రివ్వ్యూ నిర్వహించిన, రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు మే 28: హైదారాబాద్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో నీటిపారుదలశాఖ అధికారు లతో రివ్యూ నిర్వహించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క.

ఏటూరు నాగారం మండల పరిధి, రాంనగర్ గ్రామం నుండి మొదలుకొని, మంగపేట మండలం పొదుమూరు వరకు కరకట్ట పనులు ప్రారంభించా లని, వర్షాకాలం లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వరుదల వలన ప్రాణనష్టం జరగకుండా అధికారులు ముంపు గ్రామాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని

మంత్రి అన్నారు. నీటిపారుదల శాఖ అధికారుల సమీక్ష సమావేశంలో అధికారు లకు పలు సూచనలు చేశారు. ఏటూరు నాగారం నుండి, రామన్న గూడెం ఎక్కల వరకు నిర్మించిన కట్ట మరమ్మతులు తూముల రిపేర్లను, త్వరిత గతిన పూర్తి చేయాలని గత ప్రభుత్వం కరకట్ట మరమ్మతుల కోసం కేటాయించిన, 6 కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లు జేబులు నింపుకున్నారనీ, ప్రజా ప్రభుత్వంలో ఇలాంటి ఉపేక్షించేది లేదని, కరకట్ట నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు పూర్తి స్థాయిలో పని చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ కారణంగా పనులు డిలే అవుతూ వచ్చినవని, ఇకనైనా పనులు వేగవంతం చేసి పనులు వేగవంతం చేయాలని మంత్రి అన్నారు.

గత వర్ష కాలం విపరీతంగా కురిసిన భారీ వర్షాల కారణంగా వెంకటాపూర్ మండలం లోని, భుర్గుపేట, మారేడు గుండ చెరువు కట్ట తెగి పోవడం తో ముగ్గురు ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి యుద్ధ ప్రాతిపదికన టెండర్ ప్రక్రియ పనులు పూర్తి చేసి చెరువు కట్ట నిర్మాణ పనులు చేపట్టాలని, నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ ఐఏఎస్ తో పాటు, ఈ ఎన్ సి లు, ఎస్ ఇ లు, ముఖ్య అధికారులు సమీక్ష లో పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటింగ్ ఏ 72.44 శాతం

-పట్టభద్రుల ఓటింగ్ ఏ 72.44 శాతం%-%
స్ట్రాంగ్ రూమ్‌కుబ్యాలెట్ బాక్సులు
- కొన్ని జిల్లాల్లో సాయంత్రం 7 గంటల వరకూ పోలింగ్
- -నల్లగొండ కలెక్టరేట్



ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల్లో మొత్తం 72.44 శాతం పోలింగ్ నమోదైనట్టు ఎన్నికల సంఘం ప్రకటించింది. కాగా, బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. ఈనెల 27న పోలింగ్ అనంతరం అన్ని జిల్లాల నుంచి బ్యాలెట్ బాక్సులను భారీ భద్రత మధ్య నల్లగొండ సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న వ్యవసాయ గోడౌన్‌లోని స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. 4,63,839 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు వారి ఓటు హక్కు వినియోగించుకునేందుకు 605 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. కాగా, పోలింగ్ కొన్ని జిల్లాల్లో సాయంత్రం 7 గంటల వరకు కొనసాగింది.
గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 72.44 శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 78.59 శాతం.. అత్యల్పంగా ఖమ్మం జిల్లాలో 67.20శాతం పోలింగ్ నమోదైంది.
ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 12 జిల్లాల ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసే సమయంలో ఓటర్లు చేయాల్సిన పనులు, చేయకూడని పనులపై ఫ్లెక్సీలను ప్రదర్శించారు. యువత ప్రత్యేకించి మహిళలు పెద్దఎత్తున లైన్లలో నిలబడి ఓటు వేయడం విశేషం. పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు తీసుకున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్‌లతోపాటు, ప్రథమ చికిత్స సౌకర్యాలు ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారితో ఉపఎన్నికల రిటర్నింగ్ అధికారి, నల్లగొండ జిల్లా కలెక్టర్ పోలింగ్ ప్రక్రియను వెబ్ క్యాస్టింగ్ ద్వారా పర్యవేక్షించారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడంలో సహకరించిన అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, ఓటర్లు, ఎన్నికల అధికారులు, పోలీసు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరికీ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కృతజ్ఞతలు తెలిపినట్టు ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరిచందన దాసరి చెప్పారు.జిల్లాల వారీగా పోలింగ్ శాతం వివరాలు..

యాదాద్రి భువనగిరి 78.59 శాతం
జనగామ 76.34 శాతం
సిద్దిపేట 76.13 శాతం
ములుగు 74.58 శాతం
జయశంకర్ భూపాలపల్లి 73.62 శాతం
నల్లగొండ 73.29 శాతం
సూర్యాపేట 73.15 శాతం
వరంగల్ 72.68 శాతం
హనుమకొండ 72.45 శాతం
మహబూబాబాద్ 72.15 శాతం
భద్రాద్రి కొత్తగూడెం 69.95 శాతం
ఖమ్మం 67.20 శాతం

# బడి భవిత..!



బడి భవిత..!‘దేశ భవిత తరగతి గదుల్లో నిర్మితమవుతుంది’ అనేది సత్యం. కానీ ఆ గదులను సక్రమంగా నిర్మించడమే నేడు ప్రభుత్వాల ముందున్న సవాలు. కొద్ది రోజుల్లో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్నది. సర్కారు జూన్ 1 నుండి బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలల వైపుకు పిల్లలను, తల్లిదండ్రులను ఆకర్షించేం దుకు ప్రణాళిక ప్రకటించింది. దీన్ని ఆచరణలో పెట్టడమే ప్రభుత్వం ముందున్న తక్షణ కర్తవ్యం. ఇప్పటికే పాఠ్యపుస్తకాలు పాఠశాలలకు చేరేలా కృషి చేస్తోంది. ఇది హర్షించదగ్గ విషయం.

అయితే నిరుపయోగంగా ఉన్న మూత్రశాలలు, పెచ్చులూడుతున్న పైకప్పులు, కారుతున్న గోడలు, పాచి పట్టి అధ్వానంగా మారిన భవనాలు, వర్షం వస్తే బడికి సెలవు%ొ% ఇదీ చాలా వరకు మన రాష్ట్రంలో ప్రభుత్వ స్కూళ్ల దుస్థితి. అయినా ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో ఫీజుల భారం మోయలేక పేద తల్లిదండ్రులు తమ పిల్లలను ఇటీవల కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కొంత మేరకు ఆసక్తి కనబరుస్తున్నారు. కోవిడ్ తెచ్చిన ఆర్థిక సంక్షోభం కూడా దీనికి తోడయ్యింది. కానీ ప్రభుత్వ స్కూళ్ల లో మౌలిక సదుపాయాల కొరత మాత్రం విద్యార్థులను పట్టి పీడిస్తోంది. ఇది అందరూ తప్పక అంగీకరించాల్సిన కఠిన వాస్తవం. అక్కడక్కడా దాతలు సహృదయంతో ముందుకొచ్చి బాగు చేసినవి తప్ప మిగిలిన ప్రభుత్వ బడులన్నీ పైన పటారం లోన లొటారంలా ఉన్నాయి.

రాష్ట్రంలోని బడులలో 99.99శాతం కనీస ప్రమాణాలకు నిలబడని స్థితి ఉంది. రాష్ట్రంలో 90శాతం మండలాల్లో విద్యా పర్యవేక్షణ, పరిరక్షణ అధికారులు లేరు. తరగతి గదులు చక్కగా లేవు. లైబ్రరీలు లేవు. కొన్ని పాఠశాలల్లో ఉన్న ఒక్క కంప్యూటర్ గది కూడా మూతపడ్డది. ఇప్పటికీ చెట్ల కింద పాఠాలు బోధిస్తున్న పాఠశాలలు రాష్ట్రంలో ఎన్నో. ఇలా సవాలక్ష సమస్యల్లో కునారిల్లుతున్న బడులకు ఏ తల్లిదండ్రులైనా తమ పిల్లలను ఏ ధైర్యంతో పంపిస్తారు? 2022 లెక్కల ప్రకారం రాష్ట్రంలో టాయిలెట్లు పని చేయని పాఠశాలలు 1,255 ఉన్నట్లు జలశక్తి శాఖ వెల్లడించింది. వీటిలో 192 స్కూళ్లు ఒక్క కొమరంభీం జిల్లాలోనే ఉన్నాయి. కనీసం హ్యాండ్‌వాష్‌కు నీరు లేని పాఠశాలలు 11,974 ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఆ విద్యార్థులు చేతిపంపు, బావులపై ఆధారపడుతున్నారు.

పాఠశాలల్లో పరిశుభ్రత పాటించడం అత్యంత ముఖ్యమైన విషయం. అయితే ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో రుతుస్రావం మొదలైన ఆడపిల్లలు స్కూళ్లకు వచ్చేందుకు అయిష్టత చూపుతున్నారు. దీనికి కారణం వారి అవసరాలకు తగిన పరిశుభ్రమైన మరుగుదొడ్లు లేకపోవడం. కానీ గత ప్రభుత్వం పరిశుభ్రత కోసం ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. పైగా ప్రభుత్వ బడుల్లో ఉన్న స్కావెంజర్లను కూడా ఊడబీకి ఆ బాధ్యత గ్రామపంచాయితీలకు అప్పగించింది. కేజీ టు పీజీ ఉచిత విద్య, ఇంగ్లీష్ మీడియంలో బోధన అంటూ మాటలకే పరిమితమయ్యింది. గురుకులాలపై దృష్టి పెట్టి మిగిలిన పాఠశాలను పూర్తిగా మర్చిపోయింది. కనీసం అవైనా సరిగ్గా ఉన్నాయా అంటే అదీ లేదు. గురుకులాలు కూడా కనీస సౌకర్యాలు, రక్షణ లేక ఎంతటి దౌర్భాగ్య స్థితిలో ఉన్నాయో అందరం చూస్తూనే ఉన్నాం.

గతంలో ఉపాధ్యాయ నియామకాలు కూడా భారీగా జరిగేవి. కానీ బీఆర్ఎస్ పాలనలో ఈ ఊసే ఎత్తలేదు. అధికారిక లెక్కల ప్రకారం రాష్ట్రంలోని 5,821 బడులు ఒకే టీచర్‌తో నడుస్తున్నాయి. 13,374 బడుల్లో 50 మందిలోపే పిల్లలున్నారు. 1213 జీరో బడులున్నాయి. గత ఏడాది దశాబ్ది ఉత్సవాలు ప్రారంభించే నాటికి ఆ తొమ్మిదేండ్లలో రాష్ట్రంలో 4వేల బడులు మూతపడ్డాయి. ఇది గ్రామీణ విద్యా వ్యవస్థకు ప్రమాదకర హెచ్చరికంటూ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బడిని బాగు చేసుకోవడం అంటే భవిష్యత్ తరాల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడమే. అయితే గత రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాలన్నీ పూర్తిగా విస్మరించింది. తమ అధికార దర్పాన్ని ప్రదర్శించడంలోనే పదేండ్లు గడిపేసింది.

ప్రస్తుత ప్రభుత్వానికి అది ఓ పాఠం కావాలి. బడిని బాగుచేయడం ఒక ప్రధాన బాధ్యత కావాలి. ఈ బడిబాట అందుకో సాధనం కావాలి. రెండు రోజుల కిందట ముఖ్యమంత్రి ఓ సభలో మాట్లాడుతూ%ొ% మతోన్మాదులను తరిమికొట్టే విషయంలో కేరళను చూసి నేర్చుకుంటా అనడం మంచి విషయం. మతోన్మాదాన్ని వ్యతిరేకించే విషయంలోనే కాదు దేశంలోనే అత్యంత నాణ్యమైన విద్యను అందిస్తున్న రాష్ట్రంగా కూడా కేరళ మొదటి స్థానంలో ఉంది. కాబట్టి అక్కడి విద్యా వ్యవస్థను అధ్యయనం చేసి మన దగ్గర పాటిస్తే రాష్ట్రం మరింత పురోగతి సాధించడం తథ్యం. ఏది ఏమైనా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది మొదటి విద్యా సంవత్సరం. కనుక ప్రభుత్వ విద్యా సంస్థలను పటిష్టపరచడంపై, మౌలిక సదుపాయాల కల్పనపై ఈ ప్రభుత్వమైనా ప్రత్యేక దృష్టి సారిస్తుందని విద్యావేత్తలు, మేధావులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఆశించడం సహజం. ఆ ఆశలు నిజం చేయడం ప్రభుత్వ కర్తవ్యం.